జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 17 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 163 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ టిమ్స్

### నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నగర వైద్య మౌలిక సదుపాయాల్లో మరో కీలక అధ్యాయానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఎర్రగడ్డలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా.ఎంసీఆర్ టిమ్స్) సూపర్ స్పెషాలిటీ

మిగతా 2లో..


## ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో మా జోక్యం పరిమితం

### తేల్చి చెప్పిన తెలంగాణ హైకోర్టు

ఆర్థిక, సంక్షేమ విధానాలకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రాధాన్యాలను కోర్టులు నిర్ణయించలేవని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆర్థిక విధానాల్లో కోర్టుల జోక్యం పరిమితమని, ప్రభుత్వ విధానం ఏకపక్షం, వివక్షాపూరితం, రాజ్యాంగ, చట్టనిబంధనలకు

మిగతా 2లో..

"పరకాలలో ప్రజాపాలన ప్రగతిబాట కార్యక్రమానికి వేలాదిగా మహిళలు వచ్చారు. మీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మీ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఎన్నోసార్లు నన్ను, మంత్రులను కలిసేవారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి వల్లే మీ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగాయి. వరంగల్ పోరాటాల గడ్డ. ఈ ప్రాంతంలో ప్రజలకు చైతన్యం ఉంది. ఆలోచన ఉంది. ప్రజాప్రతినిధులు ఎప్పుడైతే దేవుళ్లగా భావిస్తారో ప్రజలే గొయ్యితీసి పాతిపెడతారు. చిన్న పిల్ల యశస్విని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు." సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగాన్ని

# భర్తీ చేస్తా

- ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు భర్తీ
- విడతలవారీగా కానిస్టేబుల్ పోస్టులు
- యువత ఆత్మబలిదానాలతో తెలంగాణ
- యువతను రెచ్చగొట్టిన కేసీఆర్ ఫ్యామిలి
- మాయ మాటలు నమ్మి మోసపోవద్దు
- సెప్టెంబరులో శాసనసభ సమావేశాలు
- కేసీఆర్ అనుభవం, సలహాలు కావాలి
- మేడారం వనదేవతల దేవాలయ అభివృద్ధి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో వనదేవతల నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా సిఎం పర్యటన
- పరకాలలో అభివృద్ధి పనులకు ప్రారంభం
- వనదేవతలను దర్శించుకున్న రేవంత్ రెడ్డి
- మేడారంలో చేయూత పింఛన్లకు శ్రీకారం
- హ్యామ్ రోడ్ల పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం
- సమీకృత కలెక్టరేట్ ను ప్రారంభించిన సిఎం

అన్ని ప్రభుత్వ శాఖల్లో విడతలవారీగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, విడతలవారీగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టే బాధ్యత తనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. మాయ మాటలు నమ్మి యువత మోసపోవద్దని, పోటీ పరీక్షలకు సన్నద్ధమై భవిష్యత్తును తీర్చిదిద్దుకోండని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన భాగంగా ములుగు నుంచి హనుమకొండ వచ్చిన రేవంత్ రెడ్డి, పరకాలలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. రూ.484 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, కానిస్టేబుల్ పోస్టులకు విడతలవారీగా నోటిఫికేషన్లు ఇస్తామని, ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టిందని, మొన్న తెలంగాణ భవన్‌లో రక్తదాన కార్యక్రమం చేపట్టారని, రక్తదాన కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్‌రావు చుక్క రక్తం ఇవ్వలేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే అమ్ముకొని కోట్ల రూపాయలు సంపాదించారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్, హరీశ్‌రావు శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయాలని

మిగతా 2 లో..



## మేడారం వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి

- ములుగు సమగ్ర అభివృద్ధి, గిరిజన సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ములుగు పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సీతక్క
- మేడారం, ములుగులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సీఎం పర్యటన
- చేయూత పింఛన్ల మంజూరు పత్రాల అందజేత
- రూ.16,007 కోట్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రణాళిక
- రోడ్ల అభివృద్ధి లక్ష్యంగా ములుగు నుంచి శ్రీకారం
- నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభం
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మల్లూరు నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- జంపన్నవాగు సమగ్ర అభివృద్ధికి చర్యలు, ప్రణాళిక

12 లో



## మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

### చేయూత పింఛన్ల చెక్కుల పంపిణీ,వాటర్ ప్లాంట్ ప్రారంభం

### మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి ముచ్చట



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని ప్రముఖ గిరిజన పుణ్యక్షేత్రం మేడారంలో పర్యటించారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న ముఖ్య మంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,ఉన్నత అధికారులు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన పూజారులు సాంప్రదాయ డోలు వాయిద్యాలు,గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.మేడారంలోని వనదేవతలు సమ్మక్క – సారలమ్మల గద్దెలను దర్శించుకుని

మిగతా 12 లో..



# రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి..

- ఆరుగురి మృతి.. పలువురికి గాయాలు
- మాస్కో లక్ష్యంగా వందలాది డ్రోన్లతో దాడి
- తిరిగి క్షిపణులతో విరుచుకుపడిన రష్యా
- దాడిలో ఐదుగురు ఉక్రెయిన్ పౌరులు మృతి
- మరింత తీవ్ర రూపం దాల్చిన యుద్ధం!!

రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం సరికొత్త మలుపు తిరిగింది. రష్యా రాజధాని మాస్కో లక్ష్యంగా ఉక్రెయిన్ దళాలు వందలాది డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. 2022లో సైనిక ఘర్షణ మొదలైన తర్వాత రష్యా భూభాగంపై జరిగిన అత్యంత భారీ వైమానిక దాడి ఇదే కావడం గమనార్హం. ఆదివారం తెల్లవారుజామున ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్ల దాడిలో కనీసం ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సీఎన్ఎన్ కథనం పేర్కొంది. రష్యా రక్షణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రికి రాత్రే ఉక్రెయిన్‌కు చెందిన 822 డ్రోన్లను రష్యా సైన్యం ధ్వంసం చేసింది. కేవలం మాస్కో నగరానికే సుమారు 600 డ్రోన్లు దూసుకువచ్చాయని, అందులో చాలా వాటిని గాల్లోనే పేల్చేశామని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ వెల్లడించారు. ఈ భీకర దాడులతో స్థానిక పౌరులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గగనతల రక్షణ వ్యవస్థలు వెంటనే

మిగతా 2 లో..

## సీఎం పర్యటనలో కనిపించని కొండా సురేఖ?



ఉమ్మడి వరంగల్ జిల్లలో సిఎం పర్యటనలో మంత్రి కొండా సురేఖ కనిపించపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆదివారం మూడు జిల్లాలను చుట్టేసిన సీఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా.. ఏ ఒక్క వేదికపై కూడా సురేఖ ఆసీనులు కాలేదు. అంతేకాదు దేవదాయ శాఖ మంత్రి అయిన ఆమె లేకుండానే మేడారం అభివృద్ధి పనులను పర్యవేక్షించారు సీఎం. దాంతో, రాజకీయంగా అంతర్గత విభేదాల కారణంగానే మినిస్టర్ సురేఖ హాజరు కాలేదనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య అంతర్గత విభేదాలు ఇటీవల తరచూ బయటపడుతూనే ఉన్నాయి. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మధ్య వర్గపోరు.. ఇక కాంగ్రెస్‌లో ఫిరాయింపులను, పాలన తీరును

మిగతా 2 లో..

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

# రద్దుకు కుట్ర

- ప్రభుత్వం ఎందుకు కౌంటర్ వెయ్యలేదు?
- పేదింటి ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి
- ఆర్థిక సంక్షోభ సమయంలోనూ ఆపలేదు
- కోవిడ్ లోనూ అండగా కేసీఆర్ ప్రభుత్వం
- ఆడబిడ్డలకు తులం బంగారం హామీ ఎక్కడ?
- కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపి సంక్షేమ పథకాలను ఎత్తివేసే యత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ కుట్రను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని సూచించారు. కోర్టు 4 సార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి అంశంలో హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ కుట్ర చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల అవినీతి అంశాల్లో కోట్లాది రూపాయలు చెల్లించి ప్రైవేటు లాయర్లను పెట్టుకునే ప్రభుత్వం.. పేదలు లబ్ది పొందే ఈ పథకం విషయంలో ఎందుకు కౌంటర్ వెయ్యలేదు? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాల తరఫున కాంగ్రెస్ ను బీఆర్ఎస్ నిలదీస్తుంది అని ఈ సందర్భంగా వెల్లడించారు. ఆడబిడ్డలు తులం బంగారం అడుగుతున్నందుకే

మిగతా 2 లో..



## ఆహార కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం

### కల్తీకి చెక్ పెట్టేలా కొత్తగా టీజీ సేఫ్ ఏర్పాటు

### టీజీ-సేఫ్ కమిషనర్‌గా అవినాష్ మొహంతి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుతం



తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆహార కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతామని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ - టీజీ సేఫ్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను విలీనం చేసి టీజీ-సేఫ్‌ను ఏర్పాటుచేసిన ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అవినాష్ మొహంతిని టీజీ-సేఫ్ కమిషనర్‌గా నియమించింది. ఫుడ్ సేఫ్టీ స్టాండ్ యాక్ట్-2026

మిగతా 2 లో..

# సంపాదకీయం

## విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే... పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ దానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది. నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

## ఆహార కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

ప్రకారం టీజీ–సేఫ్ కమిషనర్ అధికారాలు, విధులు నిర్వహించనున్నారు. ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో నకిలీ, నాణ్యత లేని మందుల అక్రమ రవాణా, విక్రయాలు, హోటళ్లు, దుకాణాల్లో జరిగే ఆహార కల్తీలకు టీజీ సేఫ్ అడ్డుకుంటోంది. టీజీ సేఫ్ పరిధిలో డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీతో పాటు



ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయి. అధికార యంత్రాంగం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహార కల్తీ ఆగడం లేదు. ఇంట్లో వండే ఆహార పదార్థాలే కాదు హోటళ్లలో కూడా కల్తీ బయటపడుతోంది. ఇటీవల కొన్ని హోటళ్లలో నాలుగైదు రోజులుగా నిల్వ చేసిన మటన్, చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ ప్రజల నిర్లక్ష్యం కూడా కొంత కారణం అవుతోంది. ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, ఏకంగా 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కల్తీ ఆహారం పదార్థాల తయారీ కేంద్రాలు వెలిశాయని వీటిపై ఉక్కుపాదం మోపేందుకే సీపీ సజ్జనార్ సూచనతో 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్' ఏర్పాటు చేశారు. దానితో పాటు టీజీ సేఫ్‌ను సైతం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా ఏకీకృత ఆహార ప్రమాణాలను నిర్దేశించేందుకు ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం–1954 స్థానంలో ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం–2006 ఎఫ్ఎస్ఎస్ఏఐ వంటి సంస్థల ఏర్పాటుకు తోడ్పాటును అందించింది. అధికారులకు తనిఖీలు, నమూనాల సేకరణకు చట్టపరమైన అధికారాలను ఇచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న సవాళ్లను తట్టుకునేందుకు ఈ చట్ట పరిధి సరిపోవడం లేదు. అందువల్ల ఆహార భద్రతా ప్రమాణాల చట్టం–2006ను యథాతథంగా కొనసాగిస్తూనే సంఘటిత రూపం దాల్చిన తీవ్రమైన కేసుల్లో నేర న్యాయవ్యవస్థను మరింత బలంగా అనుసంధానం చేయాలి. డబ్బులకు ఆశపడి విషపూరిత పదార్థాలను ఆహారంలో కలిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే కల్తీదారులను కేవలం నాణ్యతా ప్రమాణాల్లో స్వల్ప లోపాలకు బాధ్యులైన సాధారణ విక్రేతలతో చూడరాదు. అందుకు చట్టాలను పటిష్ఠం చేసి కల్తీదారులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి.



## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగాన్ని
# భర్తీ చేస్తా

మొదటిపేజీ తరువాయి..

కోరుతున్నారని, మీ పాలనపై, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దామని రేవంత్ సవాల్ విసిరారు. సెప్టెంబరులో శాసనసభ సమావేశాలు పెడుతున్నామని, కేసీఆర్‌ను కూడా తీసుకురావాలని సూచించారు. సీఎంగా, కేంద్రమంత్రిగా చేసిన కేసీఆర్ అనుభవం, సలహాలు తమకు కావాలని తెలిపారు. అనుభవం లేకపోయినా ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని, కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టాడానికే ఆదాయం సరిపోతోందని రేవంత్ అన్నారు. పరకాలలో ప్రజాపాలన – ప్రగతిబాట కార్యక్రమానికి వేలాదిగా మహిళలు వచ్చారన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రాంత సమస్యల పరిష్కారానికి ఎన్నోసార్లు తనను, మంత్రులను కలిసేవారని గుర్తు చేశారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి వల్లే ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని, వరంగల్ పోరాటాల గడ్డ అని సీఎం కొనియాడారు. ఈ ప్రాంతంలో ప్రజలకు చైతన్యం ఉందని, ఆలోచన ఉందన్నారు. యశస్విని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని అభినందించారు. మట్టిలో కలిసినా, సరే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రోజుకు 18 గంటలు పని చేస్తున్నామని, 32 నెలల్లో మూడు రోజులైనా సెలవు తీసుకున్నానా అని అడిగారు. రైతు రుణమాఫీ చేస్తానని రెండుసార్లు కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. రైతురుణ విముక్తి కలిగిన రాష్ట్రంగా తెలంగాణను మార్చామని పేర్కొన్నారు.

వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి, రామప్ప దేవాలయంతో సమానంగా సమ్మక్క- సారలమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని, స్కిల్స్ కూడా నేర్చుకోవాలని, ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. నైపుణ్యం ఉన్నవారికి జర్మని, జపాన్, కొరియాలో మంచి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు జర్మని, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని తెలిపారు.రక్తం పంచుకు పుట్టకపోయినా మంత్రి సీతక్కను సొంత ఆడబిడ్డగా చూసుకుంటున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొందరు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లినే బయటకు నెట్టారని విమర్శించారు. సొంత చెల్లికే న్యాయం చేయని వారు రాష్ట్రంలోని 2 కోట్ల మంది ఆడబిడ్డలకు న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు. కుమారుడు దౌర్జన్యం చేస్తుంటే మందలించాల్సిన తండ్రి ఫాంహౌస్‌లో పడుకున్నారని, సొంత బిడ్డను ఇంటి నుంచి బయటకు వెళ్లగొడుతుంటే మౌనంగా ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన భాగంగా ములుగు జిల్లాలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఆవిష్కరించిన సీఎం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని మంత్రులతో కలిసి పరిశీలించారు. సీఎం సమక్షంలో కలెక్టర్ హేమంత్ బోర్ఖడే కొత్త కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ హేమంత్‌ను ఆయన సీట్లో కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.అంతకు ముందు ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. పూజారులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ డోలు వాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలోకి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. వనదేవతలకు నిలువెత్తు బంగారం, చీర, సారె, పసుపు, కుంకుమలను సీఎం రేవంత్ సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వన దేవతల సమక్షంలో సీఎం, మంత్రులకు సీతక్క రాఖీలు కట్టారు. అనంతరం ఒంటరి మహిళలు, వితంతువుల కోసం ఉద్దేశించిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మేడారం వేదికగా ప్రారంభించారు. ఒంటరి మహిళలకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన సీఎం, పలువురికి కొత్త పింఛన్ మంజూరు పత్రాలు అందించారు. అనంతరం మేడారం ప్రాంగణంలో మొక్కలు నాటిన రేవంత్ రెడ్డి మహిళలతో కాసేపు ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు. మేడారం నుంచి ములుగు జిల్లా కేంద్రానికి చేరుకున్న రేవంత్‌రెడ్డి వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గట్టమ్మ ఆలయం వద్ద హ్యామ్ రోడ్ల నిర్మాణానికి పైలాన్ ఆవిష్కరించారు. దీని ద్వారా పంచాయతీరాజ్ శాఖలోని గ్రామాల రోడ్లను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మించనున్నారు. మొదటి విడతగా 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.16 వేల కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. మూడు దశల్లో పంచాయతీరాజ్ రోడ్లను హ్యామ్ విధానం ద్వారా ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. మూడు దశల్లో 18 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులకు మహర్థశ పట్టనుంది.

## రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి..

మొదటిపేజీ తరువాయి..

అప్రమత్తమయ్యాయి. మాస్కో శివార్లలో డ్రోన్లు కుప్పకూలడంతో పలు నివాస గృహాలు ధ్వంసమయ్యాయి. మాస్కో పరిసర ప్రాంతంలో ఓ 83 ఏళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. పోడోల్స్క్ పట్టణంలోని రష్యా రిటైల్ దిగ్గజం 'వైల్డ్‌బెర్రీస్' గోదామును ఉక్రెయిన్ డ్రోన్లు టార్గెట్ చేశాయి. దాడికి గురైన వెంటనే అక్కడ భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆకాశమంత ఎత్తులో దట్టమైన పొగ కమ్ముకున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ గోడౌన్ కాలిపోవడం వల్ల కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. మాస్కోతో పాటు నైరుతి రష్యాలోని రోస్టోవ్ ప్రాంతంపై ఉక్రెయిన్ సుమారు 150 డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడుల్లో ఐదుగురు పౌరులు మరణించారు. అనేక ఇళ్లు, స్థానిక రైల్వే స్టేషన్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. పేలుళ్ల ధాటికి సమీపంలోని అడవుల్లో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయని స్థానిక గవర్నర్ యూరీ స్లుసార్ ప్రకటించారు. ఈ దాడులకు ప్రతీకారంగా రష్యా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌లో ఐదుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. క్రివీ రిహ్ నగరంపై రష్యా జరిపిన క్షిపణి దాడిలో ఇద్దరు మృతిచెందారు. 14 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ వెల్లడించారు. సుమీ నగరంలో ఒకరు మృతిచెందగా, జపోర్‌ఝూజియాలో ఇల్లు ధ్వంసమై ఒక పురుషుడు, మహిళ మరణించారు. రాజధాని కీవ్‌లో జరిగిన దాడుల్లో మంటలు చెలరేగి ఆరుగురు గాయపడ్డారు. క్రివీ రిహ్‌లోని ఒక మెటలర్జికల్ ప్లాంట్, కీవ్‌లోని ఫ్లెమింగో క్షిపణుల తయారీ కేంద్రం వంటి సైనిక–పారిశ్రామిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ దేశీయంగా తయారు చేసిన ఫ్లెమిగో క్షిపణులను రష్యాపై సుదూర దాడులకు ఉపయోగిస్తోంది. ఉక్రెయిన్ సరిహద్దు నుండి సుమారు 900 కిలోమీటర్ల దూరంలో ఉన్న రష్యాలోని సమారా రాకెట్ పరిశోధన కేంద్రంపై దాడికి ఈ ఆయుధాలనే వాడినట్లు జెలెన్స్కీ శనివారం ప్రకటించారు. మరోవైపు రొమేనియా గగనతలంలోకి ప్రవేశించిన ఒక డ్రోన్‌ను స్పానిష్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఎఫ్–18 ఫైటర్ జెట్ ఆదివారం ఉదయం కూల్చివేసింది. మాల్డోవా సరిహద్దు సమీపంలోని తూర్పు నగరమైన గలాటికి ఉత్తరాన ఉదయం డ్రోన్ ప్రవేశాన్ని రాడార్లు గుర్తించాయి. అయితే ఇది ఏ దేశానికి చెందిన డ్రోన్ అనేది అధికారులు వెల్లడించలేదు. గత నెలలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లతో రష్యా భీకర దాడులకు పాల్పడింది. రష్యా దాడులతో కీవ్ నగరం గంటల తరబడి బాంబుల మోతలతో దద్దరిల్లింది. పలు నివాస భవనాలు ధ్వంసం కాగా 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. భయాందోళనలకు గురైన ప్రజలు బంకర్లు, మెట్రో స్టేషన్లలో తలదాచుకున్నారు. ఇది శత్రువులు చేస్తున్న అత్యంత క్రూరమైన దాడి అని కీవ్ మేయర్ అభివర్ణించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఉక్రెయిన్ డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడింది.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్
# రద్దుకు కుట్ర



మొదటిపేజీ తరువాయి..

పూర్తిగా కళ్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్రకు రేవంత్ సర్కార్ తెరతీసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తీరును ఖండిస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పిలుపునిచ్చారు కేటీఆర్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ. 51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచారని ఆయన తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందని కేటీఆర్ వెల్లడించారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి దానినే రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. కల్యాణ లక్ష్మి కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఆడబిడ్డ.. ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా డిమాండ్ చేస్తుండటంతో, ఆ ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్హులైన లబ్ధిదారులే చెబుతున్నారని ఆయన అన్నారు. పెళ్లిళ్లు జరిగి చాలా కాలం గడిచినా, కొందరికి పిల్లలు పుట్టినా కూడా తమకు రావాల్సిన కల్యాణ లక్ష్మి సహాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.చాలా కాలం తర్వాత ఆమోదం పొందిన దరఖాస్తులకు సంబంధించిన చెక్కులు కూడా పూర్తిస్థాయిలో పంపిణీ కాకుండా ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అర్హులైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందని కేటీఆర్ నిలదీశారు. ముఖ్యమంత్రి, మంత్రులు అవినీతి.. హైడ్రా వంటి అంశాల్లో ప్రైవేటు న్యాయవాదులకు భారీ మొత్తాలు చెల్లించి వాదించే ప్రభుత్వం.. ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన పథకాన్ని కాపాడుకునే విషయంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కేటీఆర్ ప్రశ్నించారు.

## ప్రారంభానికి సిద్ధమైన సనత్‌నగర్ టిమ్స్

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (సోమవారం) సాయంత్రం 4.30 గంటలకు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. సుమారు 22.6 ఎకరాల సువిశాల ప్రాంగణంలో రూ.1,100 కోట్ల భారీ వ్యయంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారు. వెయ్యి పడకల సామర్థ్యంతో, ఐదు బ్లాకులతో దీనిని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ఆసుపత్రిలో ట్రయల్ రన్ నిర్వహించి, డే కేర్ విభాగాలను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ క్రమంలో రోజుకు సుమారు 250 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రధాన ఆసుపత్రుల నుంచి బదిలీపై వచ్చిన వారితో పాటు కొత్తగా నియమితులైన దాదాపు 200 మంది వైద్య సిబ్బంది ఇక్కడ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మాజీ డీఎంఈ డా.ఎ.నరేంద్రకుమార్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా, మాజీ ఏడీఎంఈ డా.మహబూబ్ ఖాన్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా వ్యవహరించనున్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవం నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఏర్పాట్లను సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతాపరమైన లోపాలు లేకుండా చూడాలని పోలీసు శాఖకు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో మా జోక్యం పరిమితం

మొదటిపేజీ తరువాయి..

విరుద్ధంగా ఉన్నట్లు రుజువైతే తప్ప జోక్యం చేసుకోవాలని స్పష్టం చేసింది. కోవిడ్ 2019 ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతుబంధు పథకం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమేనని పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులు లేని మొత్తాన్ని చెల్లించాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది. 2019 రబీ, ఖరీఫ్ సీజన్‌లో నిలిపివేసిన రైతుబంధు సొమ్ము చెల్లించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.కొవిడ్ సమయంలో 2019లో ఖరీఫ్, రబీ సీజన్‌లకు రైతుబంధు చెల్లించకపోవడాన్ని సవాలు చేస్తూ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ, తెలగారం గ్రామాలకు చెందిన టి.వెంకటనారాయణ మరో నలుగురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రైతుబంధు చెల్లించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. అప్పీలుపై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. కొవిడ్ సమయంలో తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రభుత్వం సమర్పించిన వివరాల ద్వారా స్పష్టమవుతోందని ధర్మాసనం తెలిపింది. 2019 వానా కాలంలో 1.42 లక్షల మంది రైతులకు రూ.850.82 కోట్లు, యాసంగిలో 9.46 లక్షల మందికి రూ.2132.95 కోట్లు నిధులు విడుదల చేయలేదని స్పష్టం చేసింది. అయితే దీన్ని ఆధారంగా పిటిషనర్లు మాత్రమే ప్రత్యేకంగా వివక్షకు గురయ్యారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు అని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ నిధుల కేటాయింపులపై న్యాయ సమీక్ష పరిధిని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిందని, ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల లభ్యతవంటి అంశాలను ప్రభుత్వాలే నిర్ణయించాల్సి ఉంటుందని, కోర్టులు కాదని తేల్చిచెప్పిందని గుర్తు చేసింది. రైతుబంధు కింద నిధులు విడుదల చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేస్తూ ప్రభుత్వ అప్పీలును అనుమతించింది.

## సీఎం పర్యటనలో కనిపించని కొండా సురేఖ?

మొదటిపేజీ తరువాయి..



విమర్శించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం తెలిసిందే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక నాయకురాలైన కొండా సురేఖ సైతం పార్టీపై కాసింత అసంతృప్తితోనే ఉన్నట్టు సమాచారం.అందుకే కాబోలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలకు ఆమె దూరమయ్యారు. పరకాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభలోనూ సురేఖ కనిపించలేదు. ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోనూ పరకాల నుంచి రేవూరి ప్రకాశ్ రెడ్డి పోటీ చేస్తారని స్పష్టం చేశారు. అయితే.. ఇదివరకే సురేఖ కుమార్తె సుస్మిత తాను పరకాల నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. దాంతో.. తమ ప్రాంతంలోనే సీఎం పర్యటిస్తున్నా.. సురేఖ అంటీముట్టనట్టు వ్యహహరించడానికి రాజకీయపరమైన విభేదాలే కారణమని తెలుస్తోంది.

## ఉత్తమ రెవెన్యూ ఉద్యోగిగా మహమ్మద్ మొయినుద్దీన్

– జిల్లా కలెక్టర్ చే ప్రశంసా పత్రం






**ఖానాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** 80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రతియెటా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను గుర్తించి అవార్డు ప్రశంస పత్రాలు అందించడం అనావాయితీ కాగా ఈ సంవత్సరం నిర్మల్ జిల్లా కేంద్రంలోని తాసిల్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మోహిని ఉద్దీన్ కు ఉత్తమ ఉద్యోగి గా ఎన్నికైనారు ప్రభుత్వ చీఫ్ వి ప్ వేముల వీరేశం అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ప్రశంస పత్రాన్ని మెయిన్ ఉద్దీన్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ జిల్లా ఎ ఎస్పీ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం పొందిన మోయినోద్దీన్ ను రెవెన్యూ సిబ్బందితో పాటు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు

## అక్రిడేషన్ల జారీ ఆలస్యం.. జర్నలిస్టుల ఆవేదన

**కొమరం భీమ్ జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** జిల్లాలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై జర్నలిస్టుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది అక్రిడేషన్ల ప్రక్రియలో తొలి దశ పూర్తై రెండో దశకు చేరుకున్నప్పటికీ కార్డుల జారీ ఎందుకు ఆలస్యమవుతోందనే దానిపై స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఎంతో కీలకమని పేర్కొంటున్నారు. ప్రక్రియ ఏ దశలో ఉందో కార్డుల జారీకి ఇంకా ఎంత సమయం పడుతుందో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు

**కలెక్టర్‌ను కలవనున్న జర్నలిస్టులు :** అక్రిడేషన్ల జారీపై నెలకొన్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని జర్నలిస్టులు నిర్ణయించినట్లు సమాచారం అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడేషన్ కార్డులు త్వరితగతిన అందించాలని కోరుతున్నారు

**పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి :** అక్రిడేషన్ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందించాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు




**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల లోని గద్దరెగడి శ్రీనివాస గార్డెన్‌లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల--మంచిర్యాల 1975--76 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూర్వ విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేను పూర్వ విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన చెరువులను పరిరక్షించాలని కోరుతూ కలెక్టరేట్ వరకు పాదయాత్ర



**జన్నారం,ఆగస్ట్16(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో కబ్జాకు గురైన సర్వేనెంబర్ 160,161 లో ఉన్న అల్లం వారి చెరువుతోపాటు మండలంలో కబ్జాకు గురైన చెరువులను పరిరక్షించాలని కోరుతూ రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ ఆదివారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేండ్లగూడ గ్రామంలోని అల్లం వారి చెరువుతోపాటు మండలంలోని చెరువులు కబ్జాకు గురయ్యా అని గత కొన్ని నెలలుగా అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జా చెరువులను కాపాడాలని కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టాలని సోమవారం రోజున కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తానని తెలిపారు. కబ్జాకు గురైన చెరువులను పరిరక్షించాలని కోరుతూ పాదయాత్ర చేపట్టిన సముద్రాల శంకర్ ను పలువురు అభినందించారు

## ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మండల అధ్యక్షులుగా అశోక్ చారి





**జన్నారం,ఆగస్ట్16(ప్రజాజ్యోతి) :** ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మండల అధ్యక్షులుగా కొత్తపెల్లి అశోక్ చారి ఎన్నికయ్యారు. ఈ మేరకు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి నుండి నియామక పత్రం అందచేశారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ దేశి రాజ్ వెంకటేష్ చారి, కోశాధికారిగా బ్రహ్మశ్రీ కసావోజుల సత్యం చారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ చారి మాట్లాడుతూ మండలంలోని విశ్వకర్మ లను ఐక్యంగా ఒక తాటిపైకి తెచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## జపాన్ విద్యా పర్యటనకు మాస్కాపూర్ హెడ్ మాస్టర్ జాడి శ్రీనివాస్ ఎంపిక



**ఖానాపూర్ ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉత్తమ విద్యా విధానాలు, ఉత్తమ పద్ధతుల అధ్యయనం కోసం నిర్వహిస్తున్న టీచర్స్ ఎక్స్పోషర్ విజిట్ ఌ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజి ప్రోగ్రాము టూ జపాన్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి 29 మంది ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక పర్యటనకు నిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండలం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మాస్కాపూర్ కు చెందిన జాడి శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్ (గణితం) హెడ్మాస్టర్ ఎంపిక కావడం గమనార్హం ఈ ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, గ్రామ అభివృద్ధి కమిటీ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

జాది శ్రీనివాస్ 2018 నుంచి మాస్కాపూర్ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు ఎన్ ఎం ఎం ఎస్ మార్గదర్శకత్వం, ఎస్ఎస్ ఎస్సి ప్రత్యేక తరగతులు, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, పాఠశాల ప్రవేశాల పెంపు

వంటి కార్యక్రమాలకు విశేష కృషి చేశారు ప్రతిరోజూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, ప్రతిభావంతు లుగా తీర్చిదిద్ది వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మస్కాపూర్ హై స్కూల్ నుండి 2018 నుంచి ఇప్పటివరకు 145 మంది విద్యార్థులు ఎన్ ఎంఎం ఎస్ నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కాగా, 60 మంది విద్యార్థులు ఐఐటి బాసరలో సీట్లు సాధించారు. ముఖ్యంగా 2026లో లో 26 మంది విద్యార్థులు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడం మాస్కాపూర్ పాఠశాల విద్యా ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. అలాగే పాఠశాల విద్యార్థులు

టి స్టట్ లైవ్ కార్యక్రమంలో సైతం పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రస్తుతం 870 మంది విద్యార్థుల పాఠశాల బలంతో కొనసాగుతోంది. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రగతి, మౌలిక సదుపాయాలు, సమాజ భాగస్వామ్యం తదితర అంశాల్లో పాఠశాల సాధించిన అభివృద్ధికి గుర్తింపుగా 2026 మే నెలలో రాష్ట్ర ఉత్తమ పాఠశాలగా ఎంపికై, గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం. పాఠశాల అభివృద్ధిలో జాది శ్రీనివాస్ కీలక పాత్ర పోషిస్తూ, విద్యార్థుల విద్యా ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్నా దృశ్య జపాన్ పర్యటన ద్వారా అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన విధానాలు, పాఠశాల నిర్వహణలోని ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణ పాఠశాలల్లో అమలు చేసే దిశలో ఉపయోగపడే అనుభవాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యం




– కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 15, ఆగస్టు (ప్రజాజ్యోతి):**

మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీకృత వంటశాల నిర్మాణ పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభ్యాసానికి తోడ్పడేలా ఈ కేంద్రీకృత వంటశాల ఉపయోగపడు తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి శాశ్వత రాజు లాగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 16, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై కేంద్ర ప్రభుత్వ ముద్ర, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడాన్ని ఖండిస్తూ, అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కేవలం ఈ ఏడాది విద్యార్థులకే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో ప్రజలందరికీ ఉచితంగా ప్రతి ఒక్కరికి 5 కిలోల రేషన్ బియ్యం అందిస్తోందన్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తామే పూర్తిగా రేషన్ బియ్యం అందిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో పెట్టుకొని శాశ్వత రాజులాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు పెట్టకుండా కేవలం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అధికారిక ముద్రలతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో మాత్రం కేంద్ర ప్రభుత్వ ముద్ర, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకుండా రేషన్ కార్డులు పంపిణీ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల పదవులు శాశ్వతం కాదని, పేద ప్రజలకు అందించే రేషన్ కార్డులు శాశ్వతంగా ఉంటాయని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. కాబట్టి రేషన్ కార్డులపై వ్యక్తుల ఫోటోలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక ముద్రలతో రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

**పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి :** పేద విద్యార్థులకు అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఈ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని ప్రకటిస్తే, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిస్థితి ఏమిటని రఘునాథ్ వెరబెల్లి ప్రశ్నించారు. బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల వల్లే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రకటన చేసిందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర ఉన్నత విద్యా కోర్సులు పూర్తి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ఉద్యోగాలు పొందలేక, ఉన్నత విద్యను అభ్యసించలేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని రఘునాథ్ వెరబెల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, గాజుల ముకేష్ గౌడ్, దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం, బేర సత్యనారాయణ, గోలి రాము, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, తుల ఆంజనేయులు, అమెరిశెట్టి రాజ్ కుమార్, పట్టి వెంకట కృష్ణ, బియ్యల సతీష్ రావు, పచ్చ స్వప్న రాణి, మెట్టుపల్లి జయరామ రావు, రంగ శ్రీశైలం, నాంపల్లి శ్రీనివాస్, కర్ర లచ్చన్న, చిరంజీవి, రాకేష్ రెన్వ, కొండ వెంకటేష్, ముదాం మల్లేష్, గాజుల ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## గోనెల మధుసూదన్ మరణం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీవ్ర లోటు

మంచిర్యాల, 16, ఆగస్టు (ప్రజాజ్యోతి):

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు గోనెల మధుసూదన్‌కు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, బెల్లంపల్లిలోని హనుమాన్ బస్తీ, 24 డీబీ ఏరియా కంపెనీ క్వార్టర్స్‌లో నివసిస్తూ సింగరేణి మందమర్రి ఏరియాలోని సర్వే డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించిన గోనెల మధుసూదన్ ఎన్నో కార్మిక పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం క్యాతనపల్లి ఎక్స్‌రోడ్డులోని గాంధారి కాలనీలో సొంత గృహం నిర్మించుకుని నివసిస్తూ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో భాగస్వామ్యమయ్యారని గుర్తుచేశారు. ఆయన మరణం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు.

అనంతరం గోనెల మధుసూదన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు గోనెల మధుసూదన్ అమర్ హై", "గోనెల మధుసూదన్‌కు జోహార్లు" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఎలబోయిన గంగయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులు మామిడాల అంజయ్య, నలగొండ సదాశివ, పోతరాజుల చంద్రయ్య, బూర్ల జ్ఞాని, కాటం లక్ష్మణ్, అడిచర్ల రాజేశం, ఇందారపు రాజన్న, చొప్పదండి బాపు, గోల్కొండ లక్ష్మీనారాయణ, గజెల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిని జయప్రదం చేయండి

ఎంపీడీవో రత్నాకర్ రావు



**సోనాల, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కార వేదికగా నిలిచే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అర్జీదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని ఎంపీడీవో రత్నాకర్ రావు కోరారు. స్థానిక రైతు వేదిక యందు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి డిజిటల్ రేషన్ కార్డ్

డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి



**సోనాల, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలకేంద్రంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త డిజిటల్ కార్డులు అందించడం జరుగుతుందని. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నారులకు, కొత్త కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రతి కుటుంబంలో చిన్నారులకు కేవైసీ చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబం రేషన్ సరుకులు సులువుగా పొందడానికి డిజిటల్ కార్డులు అందిస్తుందని, కుటుంబ సభ్యుల వివరాలు ఎప్పటికప్పుడు చేర్పు మరియు తొలగింపులు చేసుకోవచ్చని, ఆరోగ్య సేవలు మరియు ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు సులువుగా చేరడానికి డిజిటల్ రేషన్ కార్డ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఎస్ సి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునేశ్వర్ సోమన్న,కాంగ్రెస్ మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, చంద్రకాంత్, ఖలీల్, రేషన్ డీలర్ పి.గంగాధర్ మహిళలు పాల్గొన్నారు.

## జేఈఈలో రాణించిన రైతు బిడ్డ

సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో ప్రతిభ చాటి 11,000వ ర్యాంకు సాధించిన నేరడిగొండ మండలం లింగట్ల గ్రామానికి చెందిన జాదవ్ ప్రవళికను బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం గ్రామంలోని ఆమె నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ప్రవళికను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ప్రవళిక, కష్టపడి చదివి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన జేఈఈ ర్యాంకు సాధించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థిని తండ్రి జాదవ్ రాములును, కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ప్రవళిక భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవళిక విజయం మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థిని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌ను వెంటనే తొలగించాలి




**కొమరం భీమ్ జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కిరిడీ గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ డీలర్ వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు పేద గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యాన్ని సకాలంలో పంపిణీ చేయాల్సిన డీలర్ సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు

రేషన్ బియ్యం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని డీలర్ అందుబాటులో లేకపోవడంతో పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు పేద ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకుల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తున్న డీలర్‌పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డీలర్‌ను వెంటనే తొలగించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక వ్యక్తికి రేషన్ పంపిణీ బాధ్యతలు అప్పగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# యూత్ క్లబ్‌ల బలోపేతమే లక్ష్యం

## - సామాజిక సేవల్లో యువత భాగస్వామ్యం పెంచాలి

వనపర్తి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):
యువతను సంఘటితం చేసి, యూత్ క్లబ్‌లను బలోపేతం చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యమని జిల్లా యూత్ కోఆర్డినేటర్ గజరాజుల తిరుమలేష్ అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలో ఆదివారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జిల్లా యువజన అధికారి కోట నాయక్






సూచనల మేరకు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించేలా నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సేవాభావాన్ని పెంపొందించి యువతను సామాజిక సేవల వైపు ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండార్‌నగర్, ఎన్టీఆర్ కాలనీ, సంతబజార్ కాలనీలకు చెందిన వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు, చర్లపల్లి తేజ, వంశీ, సాగర్, శుభకర్‌గౌడ్, సురేష్, రఘు, శివ, అరవింద్, రాము, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన తైక్వాండో బెల్ట్ గ్రీడింగ్ టెస్ట్

## -విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించాలి
## -జిల్లా క్రీడలఅధికారి సీతారాములు నాయక్

నాగర్ కర్నూల్: ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం తైక్వాం డో విద్యార్థులకు బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింద.ఈ సందర్భంగా విద్యార్థులు బెల్ట్ గ్రీటింగ్ టెస్టులో పంచెస్,కిక్స్,బ్లాక్స్,స్టాండ్స్ విభాగంలో ప్రతిభ కనబరిచి



ధ్రువపత్రాలు,బెల్టులు సాధించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజ నల క్రీడల శాఖ అధికారి(DYSO) సీతారాములు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసర మని తైక్వాండో నేర్చుకోవడం వల్ల సెల్ఫ్ డిఫెన్స్,తనను తాను రక్షించుకోవచ్చన్నారు. విద్యార్థులకు జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయిలో,జాతీ యస్థాయిలో రాణించడంతో క్రీడల కోటాలో విద్యా ర్థులకు రెండు శాతం జాబులు వచ్చే అవకాశాలు ఉంటాయి అన్నారు.కార్యక్రమంలో జిల్లా తైక్వాం డో ప్రెసిడెంట్ డా.లయన్ తెప్ప శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి, విగ్నే ష్,మణికంఠ,సిరిన్,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి  మండల ప్రజావాణి

నాగర్ కర్నూల్ : ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)
ఇప్పటివరకు జిల్లాకే పరిమితమైన "ప్రజావాణి" కార్యక్రమాన్ని నేటి నుండి (సోమవారం) ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా



'మండల ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంపీడీవో చెన్నమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజావాణి" లోపరి ష్కారం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# బైక్ ఢీ కొన్ని ఘటనలో వ్యక్తి మృతి



నాగర్ కర్నూల్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)
నాగర్కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగు నూరు గ్రామం వద్ద శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.రెండు బైకులు ఢీ కొన్ని ఘటన లు మంగనూరు గ్రామానికి చెందిన శంకరయ్య మృతి చెందగా వెలుగొండ గ్రామానికి చెందిన బాల కృష్ణ తీవ్రంగా గాయపడడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# అశ్రునివాళి -విశ్రాంత ఉద్యోగి పర్వతాలు మృతి



నాగర్ కర్నూల్ :: ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత సీనియర్ అసిస్టెంట్-సమాచార పౌర సంబంధాల శాఖ కె.పర్వతలు ఆదివారం సాయంత్రం తుదిశ్వా స వదిలారు.సోమవారం 17వ,తేది మధ్యాహ్నం 2:00 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ స భ్యులు తెలిపారు.

# వాజ్‌పాయ్ గొప్ప రాజనీతిజ్ఞుడు

## - మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లో కనాథ్‌రెడ్డి

వనపర్తి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):
దేశ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పాయ్ గొప్ప రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్‌రెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ 8వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వనపర్తిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పాయ్ గొప్ప రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ప్రధానమంత్రిగా ఆయన గ్రామీణ రహదారుల అనుసంధానానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, జాతీయ రహదారుల అభివృద్ధికి స్వర్ణ చతుర్భుజి వంటి కార్యక్రమాలకు



శ్రీకారం చుట్టారని తెలిపారు. టెలిఫోన్ కనెక్టివిటీ, గ్యాస్ కనెక్షన్ల విస్తరణకు కూడా వాజ్‌పాయ్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేతగా పనిచేసిన వాజ్‌పాయ్ 1996లో తొలిసారి ప్రధానమంత్రిగా 13 రోజులు, 1998లో రెండోసారి 13 నెలలపాటు ప్రధానిగా కొనసాగారని తెలిపారు. అనంతరం కేవలం ఒక్క ఎంపీ ఓటు తేడాతో ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చినప్పటికీ అవినీతి, బేరసార రాజకీయాలకు తావివ్వకుండా రాజీనామా చేసి హుందాగా ఎన్నికలకు వెళ్లిన మహానేత వాజ్‌పాయ్ అని కొనియాడారు. భారత్-పాకిస్థాన్ సంబంధాల్లో శాంతి కోసం వాజ్‌పాయ్ బస్సు యాత్ర చేపట్టారని, అయితే పాకిస్థాన్ కార్గిల్ దురాక్రమణకు పాల్పడటంతో భారత సైన్యం దీటుగా స్పందించి శత్రుదేశాన్ని ఓడించిందన్నారు. అగ్రరాజ్యాల ఆంక్షలను లెక్కచేయకుండా పోఖ్రాన్‌లో అణు పరీక్షలు నిర్వహించి భారత రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప పరిపాలనా దక్షుడు వాజ్‌పాయ్ అని పేర్కొన్నారు. వాజ్‌పాయ్ సేవలను గుర్తించిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'ను ప్రకటించిందన్నారు. అనారోగ్య కారణాలతో ఆయన నివాసానికే రాష్ట్రపతి వెళ్లి పురస్కారాన్ని అందజేశారని తెలిపారు. అనంతరం అనారోగ్య సమస్యలతో 2018 ఆగస్టు 16న ఢిల్లీలో వాజ్‌పాయ్ తుదిశ్వాస విడిచారని గుర్తుచేశారు. వాజ్‌పాయ్ ఆశయాలు, విలువలను నేటి యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ, రాజకీయాల్లో రాణించాలని ఆర్.లోకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీశైలం, ఆర్.వెంకట ◌శ్వరరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అనుజ్ఞారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కటమోని కృష్ణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, పట్టణ కార్యదర్శి చినరాయుడు, కంటెస్టెడ్ కౌన్సిలర్ గంధం బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ముద్దు బిడ్డకు అభినందన వెల్లువ

## -డాక్టర్.తెప్ప శ్రీనివాస్ కు ఘన సన్మానం
## -నిరుపేదల సేవకే జీవితం అంకితం
## -లయన్ డాక్టర్.తెప్ప శ్రీనివాస్

నాగర్ కర్నూల్: ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి)
ముదిరాజ్ ముద్దుబిడ్డ డాక్టర్.లయన్ తెప్ప శ్రీనివా స్ సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ పేదలు, వృద్ధులు,వికలాంగులు,విద్యార్థులకు అండగా ని లుస్తున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నో సంవత్సరాలుగా వివిధ సామాజిక సేవ కార్యక్రమా లను స్వచ్ఛందంగా నిర్వహిస్తూ పేదలు,వృద్ధులు, వికలాంగులకు అవసరమైన సహాయం అందిస్తూ మానవతా దృక్పథాన్ని చాటుకుంటు అనేక ప్రాం తాల్లో అన్నదాన కార్యక్రమాల ద్వారా నిరుపేదల కు భోజన సదుపాయాలను కల్పిస్తూ,వృద్ధులకు వస్త్రాలు ఇతర సహాకారాలు అందించి వారి పట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుతున్నారు.విద్యార్థు ల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ చూపుతూ విద్యా రంగం లోనూ సేవా కార్యక్రమాలు చేపడుతూ వారికి అం డగా ఉంటు ముఖ్యంగా విద్యార్థులకు తైక్వాండో, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన ఉచిత శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ శిక్షణపొందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి క కావడం విశేషం.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,క్రమ శిక్షణ,ధైర్యం పెంపొందించేలా కృషి చేస్తు లయన్స్ క్లబ్ ద్వారా కూడా అనేక సామాజిక సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తు,రక్తదానం పట్ల ప్రజల్లో అవగా హన కల్పిస్తూ యువతను



సేవ కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్నారు. ఆయన చేస్తున్న ఈ నిరంతర సేవలను గుర్తించిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సం స్థ ఆయనకు రెండుసార్లు గుర్తింపు ఇవ్వడం గర్వ కారణమని,ఒక వ్యక్తి సామాజిక సేవ చేస్తూ విద్యా ర్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీ యమని,ప్రచారానికి కాకుండా సమాజ అభ్యున్న తికి తెప్ప శ్రీనివాస్ కొనసాగిస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు.ముదిరాజు సమాజానికి చెందిన ముద్దుబిడ్డగా తెప్ప శ్రీనివాస్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నా యని నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి చైర్మన్ వాకిటి ఆంజ నేయులు,కేసరి సముద్రం కార్యదర్శి చాపల వెంక టయ్య,డైరెక్టర్ పసుపుల లక్ష్మయ్య,తవిటి నిరం జన్,జనార్ధన్,సోప్పరి యాదయ్య, కనక సత్యం, కనక శివలు లయన్స్ తెప్ప శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించడం మరిం త ఉత్సాహాన్ని ఇస్తుందని,భవిష్యత్తులో పేదలు, విద్యార్థులు,వృద్ధులు,వికలాంగులకు తన సేవలు కొనసాగిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసరి సముద్రం అధ్యక్షుడు ఉమ్మడి మహబూబ్ నగర్ ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడు తెప్ప తిరుపత య్య,నాగసముద్రం అధ్యక్షుడు యానమోని తిరు పతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి

## - పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు భారీ జన సమీకరణ
## - ఉమ్మడి పాలమూరు నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి : గౌడ సంఘం అధ్యక్షులు ఆనంద్ కుమార్ గౌడ్

మహబూబ్‌నగర్ ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు జిల్లా





నుంచి బీసీ, గౌడ సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కంఠమహేశ్వర, కాటమయ్య దేవాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చారిత్రక ఘట్టమని పేర్కొంటూ, అన్ని గ్రామాల సొసైటీ సభ్యులు, టీఎఫ్‌టీ లైసెన్స్‌దారులు, గీత కార్మికులు, గౌడ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, బహుజనులను ఏకం చేసి 21 కోటలను జయించి గోల్కొండను ఏలిన వీరుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలను సమీకరించడం, ప్రయాణ సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. ఈ నెల 18న జిల్లాలు, మండలాల్లో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి ట్యాంక్‌బండ్‌కు చేరుకోవాలని ఆనంద్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తూరు చంద్ర కుమార్ గౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మల్లన్న గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సాయిల్ గౌడ్, గౌడ సంఘం నాయకులు రమేష్ గౌడ్, పవన్ కుమార్ గౌడ్, రాజయ్య గౌడ్, సాయిలు గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, రాజ గౌడ్, రవీందర్ గౌడ్, ఫణిందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, లిక్కీ నవీన్ గౌడ్, రామస్వామి గౌడ్, రమేష్ గౌడ్, పురుషోత్తం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ హనుమాన్ చాలీసా

## నేటితో 28 వారాలు పూర్తి

మహమ్మదాబాద్ ఆగష్టు 16(ప్రజా జ్యోతి )
మండల కేంద్రం లోని రామ కొండ కాలనీ సిద్దు కవితల గార్ల స్వగృహం లో హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వింహి చారు. సిద్దాంతి అరవిందం గారి సూచన మేరకు మహమ్మాదాబాద్ "జై భారత్ భజన మండలి "బృందం గత ఫిబ్రవరి 28 న ప్రారంభించి నేటితో 28 వారాలు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ప్రతి వారం ఒకరి గృహాన్ని ఎంపిక చేసి పారాయణ కార్యక్రమాన్ని నిర్వస్తున్నామ న్నారు.హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా భక్తుల్లో అధ్యాత్మిక చైతన్యం, ఐక్యత పెంపొందుతుందని వారు తెలిపారు.ప్రతి వారం హనుమాన్ చాలీసా పారాయణం తర్వాత పిల్లల్లో భక్తి భావన, క్రమశిక్షణ పెద్దల పట్ల గౌరవం నైతిక విలువ లకు సంబంధించిన విషయాల పట్ల అవగాహన కల్పించేందుకు తత్సంగం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నర్సిని కిషోర్ కుమార్, కమ్మరి జనార్ధనాచారి, చింతకింది కేశవులు గూళ్ల గోపాల్, దస్తయ్య, వేణు గౌడ్, అడ్వాకేట్ నర్సిములు, ప్రతాప్ సింగ్, పోషప్ప తదితరులు పాల్గొన్నారు.



# నేడే చిన్నంబావి మండల స్థాయి ప్రజావాణి

## -ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ గౌడ్

చిన్నంబావి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)
చిన్నంబావి మండల కేంద్రంలోని గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం చిన్నంబావి మండల పరిషత్



కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ గౌడ్ పత్రిక 'ప్రకటనలో తెలిపారు..ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# ఖాదర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## - క్యాంప్  కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఖాదర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై, ఖాదర్ కి శాలువా కప్పి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్యే కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఖాదర్ కొనసాగుతూ, పార్టీ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్నందుకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించే విధంగా  తమ వంతుగా తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ యువ నాయకులు సీనియర్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# మహిళ దారుణ హత్య!

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 16(ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూలు జిల్లా తాడూరు గ్రామ శివారులో శనివారం సాయంత్రం దారుణ హత్య జరిగింది. నగదు లావాదేవీల విషయంలో జరిగిన వివాదం లో తెలకపల్లి మండలం రాకొండకు చెందిన బంగా



రమ్మ (43) ను బొలెరో వాహనంతో ఢీ కొట్టి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.తాడూర్ మండల కేంద్రానికి చెందిన భీమయ్యతో డబ్బుల లావాదేవీ లు ఉన్నాయని డబ్బులు ఇవ్వాలని బంగారమ్మ నిలదీయడంతో వివాదం జరిగినట్లు పేర్కొన్నారు. సంఘటన అనంతరం నిందితుడు భీమయ్య పరా లో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నామని పోలీసులు తెలిపారు.

# శ్రావణమాసం ఎఫెక్ట్!

## -భారీగా తగ్గిన చికెన్ ధరలు

నాగర్ కర్నూల్ : ఆగస్టు (16 ప్రజా జ్యోతి)
చికెన్ ధరలపై శ్రావణమాసం ఎఫెక్ట్ చూపిస్తుంది పది రోజుల కిందట



వరకు స్కిన్లెస్ చికెన్ కిలో 280 నుండి 300 మధ్య విక్రయాలు జరగగా ప్రస్తుతం ధరలు భారీగా తగ్గాయి.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో చికెన్ ధరలు 220 నుంచి 240 మధ్య విక్రయిస్తున్నారు.

## అనుమానిత వ్యక్తుల సంచారం పట్ల ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ ముత్యం రాజేందర్



**రాయపర్తి ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు అనుమానిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఈ కేవైసీ, కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇప్పిస్తామని చెబుతూ నూతన వ్యక్తులు మండలములోని గ్రామాలలో సంచరిస్తు మోసాలకు పాల్పడుతున్నారనే సమాచారం ఉన్నందున గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే ఫోటో తీయాలి మెడలో ఉన్న గొలుసులను తీయండి బంగారం ఉంటే గ్యాస్ కనెక్షన్లు ఇవ్వరు అని చెబుతూ దోపిడీ లకు పాల్పడుతున్నట్లు సమాచారం వస్తున్నదని అన్నారు. గ్యాస్ ఈ కేవైసీ, ఆధార్ ఈ కేవైసీ, రేషన్ కార్డ్ ఈ కేవైసీ, ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, ఇంటి లోన్లు, క్రాప్ నందు ఇస్తామని, చెప్పి వచ్చే వ్యక్తులకు ఎట్టి పరిస్థితులను సహకరించవద్దు అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.

## మృతురాలి కుటుంబనికి అండగాఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందినగూబ సురేష్ ముదిరాజ్ కూతురు గూబ శ్రావణి ఘట్కేసర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం మరణించగా, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడ పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లడి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో గూబ శ్రావణి (17) పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్'తరపున 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన పేరుతో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు ఎందుకు?


- పరకాలకు సీఎం వస్తే ప్రజాస్వామ్యానికి తాళాలు వేస్తారా? బీజేపీ
- నిర్బంధాలతో ప్రజల గొంతును నొక్కలేరు




**నర్సంపేట ఆగస్టు 16( ప్రజా జ్యోతి) :** పరకాలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా, అరెస్టులు చేయడం, నిర్బంధించడం వంటి చర్యలకు ప్రభుత్వం ఎందుకు పాల్పడుతోంది? ప్రజా సమస్యలను ప్రశ్నించడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం ప్రతి పక్షాల ప్రజాస్వామ్య హక్కు.పరకాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని బీజేపీ నాయకులు కోరుకోవడం తప్పా? ప్రజా సమస్యలు అడిగితే అరెస్ట్ చేస్తారా? ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా? ప్రతిపక్ష గొంతును అణచివేయడమే ప్రజాపాలనా?సీఎం పర్యటనకు భద్రత కల్పించడం పోలీసుల బాధ్యత. కానీ భద్రత పేరుతో ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.పరకాల ప్రజల తరఫున బీజేపీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

అరెస్టులతో ప్రశ్నలను ఆపలేరు. నిర్బంధాలతో ప్రజల గొంతును, నొక్కలేరు. ముఖ్యమంత్రి పరకాలకు వస్తున్న సందర్భంగా ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి, విద్య,ఉపాధి, రహదారులు, పరకాలను అమరవీరుల జిల్లాగా ఏర్పాటు వంటి పరకాల ప్రజల చిరకాల డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి.బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.అక్రమంగా పరకాల నాయకులు 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజభద్రయ్యలను నర్సంపేటలో అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది, ప్రజాస్వామ్యాన్ని గౌరవించండి ప్రతిపక్షాల గొంతును అణచివేయడం ఆపండి!

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**శాయంపేట ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో శ్రావణమాసం మొదటి ఆదివారం సందర్భంగా పురాతనమైన పోచమ్మ తల్లికి సాంప్రదాయ పద్ధతిలో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం విశ్వకర్మలు ముందుగా బోనాలు సమర్పించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విశ్వకర్మలు వాళ్ల కుటుంబాలు పిల్ల పాపలతో నైవేద్యాలు వండుకుని అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మొదటి ఆదివారం బోనాలు సమర్పించుచున్నామని ఊరి ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా ఆ తల్లిని చూడమని వేడుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట గ్రామంలోని విశ్వకర్మలు వివిధ కులాల ప్రజలు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల కేంద్రంలో నీళ్ల గోస

- పట్టించుకోని గ్రామపంచాయతీ పాలకవర్గం
- "పంద్రాగస్ట్ అయినా బోనాల పండుగ అయినా మాకేంది అంటున్న గ్రామపంచాయతీ సిబ్బంది
- తెల్లవారి 12 గంటలైనా ఇంతవరకు నీళ్లు ఇవ్వని వైనం
- ఇచ్చే ఉప్పునీళ్ళయినా సమయానికి ఇవ్వాలని కోరుతున్న గ్రామ ప్రజలు
- నెలలో మోటర్ ఎన్ని సార్లు కాలుతుంది అనే నిలదీస్తున్న వార్డు ప్రజలు

**రాయపర్తి ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నీళ్లు సరిగా రాకపోవడంతో వార్డులలో ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు, పండుగ లేదు పబ్బం లేదు ఇష్టారాజ్యంగా నీళ్ళని వదిలిపెట్టడంతో ప్రజలు నీళ్లు రాకపోవడంతో నీళ్లకు నోచుకోక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రశ్నించినప్పటికీ సమాధానాన్ని దాటవేస్తున్నారు. నేను అడిగి నిన్న పంద్రాగస్టు రోజు ఉదయం 10 గంటలైనా నీళ్లు రాకపోవడంతో విద్యార్థులు ప్రజలు నాయకులు వార్డులలో నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఒకపక్క కరెంటు కోతలు రెండో పక్క నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. ఆదివారం గ్రామాల్లో బోనాల పండుగ పర్వదినం ఉండడంతో అన్ని కులాల ప్రజలు మారెమ్మ ముత్యాలమ్మ తల్లులకు బోనాలు సమర్పించే ఆనవాయితీ కాగా మధ్యాహ్నం 12 గంటలు దాటిన ఇంతవరకు నీళ్లు రాకపోవడంలో ఆంతర్యం ఏమిటని బోనాల పండుగను ఎలా జరుపుకోవాలని తర్జనభర్జన పడుతున్నరూ. ఈ విషయమై గ్రామపంచాయతీ సిబ్బందిని అడగగా మోటార్ కాలిపోతే మేమేం చేస్తామంటూ నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని వెంటనే మోటర్ రిపేరు చేయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని వారు కోరుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తూ ఉన్నారని వెంటనే గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు కార్యదర్శి స్పందించి ఇకముందు నీటి సమస్య రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో కుక్కల బెడద నివారించాలి

- దారి వెంట పోయే వారినీ కరుస్తూ నానా బీభత్సం - ఆదివారం ఒక్కరోజే ఐదుగురిని కరిచిన కుక్కలు ఆసుపత్రికి తరలింపు
- కుక్కలు, కోతుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

**రాయపర్తి ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఒక వైపు కుక్కలు మరోవైపు కోతుల గుంపులతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏ నిమిషానికి ఏం జరుగుతుందో తెలియకుండా బిక్కు బిక్కుమంటున్నారు. రహదారి వెంట వెళ్లాలంటేనే చేతిలో కర్ర తీసుకుని వెళ్లే పరిస్థితి ఎదురవుతుంది. ఇంత జరుగుతున్న ఏమి పట్టనట్టు ఉంటున్న ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులు కోతులు కుక్కల నివారణ కోసం బెడదను తప్పించడం కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వాటి నుండి మా ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

రాయపర్తి మండల కేంద్రంలో ఆదివారం పల్లె బృహత్ వనానికి వెళ్లే ప్రధాన రహదారిలో రహదారి వెంట వెళ్తున్న ఐదుగురు వ్యక్తులను ఊరి కుక్కలు కరిచి తీవ్రంగా గాయపరిచాయని గతంలో కూడా ఇలాగే జరిగితే ఎన్నో మార్లు గ్రామపంచాయతీకి మొరపెట్టుకున్న వాటి నివారణ కోసం ఎలాంటి కృషి చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా చేరి ఇల్లు పీకి పందిరి వేస్తున్నాయని రహదారిని పెట్టే వారిని రక్కుతూ కరుస్తూ ఉన్నాయని దీంతో ప్రజలు రహదారి వెంట బయటకు వెళ్లాలంటేనే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు అంటున్నారు. రా కుక్కలు, కోతుల కరవడంతో రాబిస్ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నందున వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సూదులు మందులు తీసుకుంటున్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొనాలంటే కోతులు కుక్కల బెడదను నివారించాలని ప్రజలకు న్యాయం చేయాలని వెంటనే గ్రామ పంచాయతీ తీర్మానాన్ని ప్రవేశపెట్టి వీటి నివారణ కోసం తీర్మానం చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

### సీఎం పర్యటనకు ఇంత భయమా.. బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్




**ఆత్మకూరు, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల పర్యటన నేపథ్యంలో ఆత్మకూర్ మండలంలో బీజేపీ నాయకులను, ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని, ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పర్యటనకు బీజేపీ నేతలను చూసి ఇంత భయమా..? అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీజేపీ నాయకులను పోలీసులతో ముందస్తుగా అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేసి దామెర పోలీస్ స్టేషన్లో పెట్టినారు. ఇంత నిరంకుశ పాలనను ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల సందర్భంగా ఎందుకు హామీలు ఇవ్వాలి ఇప్పుడు ఎందుకు భయపడాలి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకం కలిగించని బీజేపీ నాయకులను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "ప్రశ్నించే బీజేపీ గొంతును అరెస్టులతో అణచివేయాలని చూస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వ భ్రమ మాత్రమే. ఒక్క బీజేపీ కార్యకర్తను అరెస్టు చేస్తే వందల గొంతులు ప్రశ్నిస్తాయి." అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులను భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతుందని హెచ్చరించారు. అరెస్టులు చేయండి... నిర్బంధాలు చేయండి... కానీ బీజేపీని ఆపడం మీ వల్ల కాదు. ప్రజల పక్షాన ప్రశ్నించడం మా హక్కు... ప్రజల కోసం పోరాడటం మా బాధ్యత."

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ భయాన్ని, అసహనాన్ని, నిరంకుశ వైఖరిని బహిర్గతం చేసిందని శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. అరెస్టులతో బీజేపీని ఆపలేరు... అణచివేతతో మా పోరాటాన్ని ఆపలేరన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, నీరుకుల్ల సర్పంచ్ తడక నీరజ, ఉద్యమకారుల ఫోరం ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఎండి బాబుమియా, బిజెపి జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## సీఎం పర్యటన పేరుతో బీజేపీ నాయకుల

# ముందస్తు అరెస్టులు ఎందుకు..?

- పరకాలకు సీఎం వస్తే ప్రజాస్వామ్యానికి తాళాలు వేస్తారా..?
- బీజేపీ నాయకులు



**ఆత్మకూరు, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** పరకాలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, నిర్బంధించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజా సమస్యలను ప్రశ్నించడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం ప్రతిపక్షాల ప్రజాస్వామ్య హక్కు. పరకాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని బీజేపీ నాయకులు కోరుకోవడం తప్పా? ప్రజా సమస్యలు అడిగితే అరెస్ట్ చేస్తారా? ప్రశ్నిస్తే నిర్బంధిస్తారా? ప్రతిపక్ష గొంతును అణచివేయడమే ప్రజాపాలనా? అని బీజేపీ ప్రశ్నిస్తోంది. ఈ అరెస్టుల్లో బీజేపీ పరకాల జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరు మేఘన, బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, బీజేపీ పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజకుమార్, బీజేపీ నడికుడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ తదితర బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటనకు భద్రత కల్పించడం పోలీసుల బాధ్యత. అయితే భద్రత పేరుతో ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. పరకాల ప్రజల తరఫున బీజేపీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ముఖ్యంగా.. పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తి స్థాయి వైద్య సేవలు, విద్యా, ఉపాధి అవకాశాల కల్పన, రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి, పరకాలను అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయడం వంటి పరకాల ప్రజల చిరకాల డిమాండ్లపై ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి. అరెస్టులతో ప్రశ్నించే గొంతును అణచలేరు.

నిర్బంధాలతో ప్రజల గొంతును నొక్కలేరు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాయలేరు.. : బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ద్వారా సీఎం సభను నిర్వహించవచ్చు కానీ ప్రజల సమస్యలను, ప్రజల ప్రశ్నలను ఆపలేరు. బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించండి -- ప్రతిపక్షాల గొంతును అణచివేయడం ఆపండి అంటూ నినాదాలు చేశారు.

## గ్రామాలకు మహార్దశ ఎప్పుడో? మట్టి రోడ్డైనా మంజూరు చేయండి!




### అధికారులకు వరంగల్ సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి విజ్ఞప్తి

**చెన్నారావుపేట ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని ఎల్లాయి గూడెం మాధవ్ నగర్ కాలనీ వ్యవసాయ భూములకు వెళ్లే దారిలో వానొస్తే చాలు.. ఆ బాటల్లో అడుగు పెట్టడమే ఒక నరకం! రైతులు పొలాలకు వెళ్లాలన్నా, విద్యార్థులు బడులకు చేరాలన్నా బురదతో కూడిన తిప్పలు తప్పడం లేదు. ఈ రవాణా కష్టాలకు చెక్ పెట్టేలా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసరమైన చోట తక్షణమే మట్టి రోడ్లను మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వరంగల్ సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి అధికారులను డిమాండ్ చేశారు.?ఆదివారం చెన్నారావుపేట మండల పరిధిలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యాలు లేక ప్రజలు పడుతున్న వేదన వర్ణనాతీతమన్నారు. గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి.. వ్యవసాయ భూములకు వెళ్లే బాటలు, నివాస ప్రాంతాల అంతర్గత రహదారులను గుర్తించాలి. వెంటనే నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, గ్రామంలో ఇప్పటికే ఉన్న రోడ్ల పరిస్థితి, కొత్తగా అవసరమైన మట్టి రోడ్ల వివరాలు, గతంలో మంజూరైన పనులు-వాటి నిధుల కేటాయింపులు, పనుల పురోగతికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని,గుర్తించిన రోడ్లకు సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన సాంకేతిక, పరిపాలనా అనుమతులు ఇప్పించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని,రైతులు, విద్యార్థుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్హత ఉన్న ప్రతి దారికి మట్టి రోడ్డు మంజూరు చేయాలని కాట కుమారస్వామి డిమాండ్ చేశారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో పాక శ్రీనివాస్

**రాయపర్తి ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** నేటి నుండి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడును అని రాయపర్తి ఎంపీడీవో పాక శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి లోని 22 శాఖల అధికారులు హాజరవుతారని ప్రజల అర్జీలను స్వీకరించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు కావున ప్రజలందరూ ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనగలరని తెలిపారు.

## రాయపర్తి మండల కేంద్రంలో ఘనంగా మారెమ్మ, ముత్యాలమ్మ తల్లులకు బోనాలు





**రాయపర్తి ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా మారెమ్మ ముత్యాలమ్మ పెద్దమ్మ తల్లి బోనాలను గ్రామ ప్రజలు సబ్బండ కులాల ఆధ్వర్యంలో బోనాల పండుగ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి పంటలు పండి ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ నా తల్లుల వద్ద కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించి తల్లులను ఘనంగా ప్రార్థించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ తల్లుల దీవెనలతో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి రాయపర్తి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. మా ప్రజలు తల్లి దీవెనలతో సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. గ్రామం మహిళలు ప్రజలు, చిన్న, పెద్ద, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై ఏళ్ల నిరంతర పోరాటం..

- గొర్రెల కాపరుల హక్కుల కోసం మళ్లీ సమరశంఖం!
- ఉప్పరపల్లి వేదికగా ఊపందుకున్న జిఎంపిఎస్ జెండా పండుగ
- అధికారంలోకి వచ్చాక మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం: పరికి మధుకర్.
- కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్.






**చెన్నారావుపేట ఆగస్టు 16(ప్రజా జ్యోతి) :** ముళ్ల బాటలో పయనిస్తూ, ఎండనకా వాననకా మేకలు, గొర్రెలను కాపాడే కాపరుల హక్కుల పరిరక్షణకు పోరాటమే ఏకైక మార్గమని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ పిలుపునిచ్చారు. సంఘం ఆవిర్భవించి ముప్పై ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి పశువైద్యశాల ప్రాంగణంలో జిఎంపిఎస్ జెండాను గ్రామ సొసైటీ అధ్యక్షుడు కాసాని రమేష్ ఘనంగా ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పరికి మధుకర్ మాట్లాడుతూ.. 1995లో విత్తనమై నాటిన జిఎంపిఎస్ నేడు మహావృక్షమై కాపరుల హక్కుల రక్షణకు అండగా నిలిచిందన్నారు. 559, 1016 జీవోల కోసం పోరాడి పంచరాయి, పోరంబోకు, ప్రభుత్వ భూముల్లో స్వేచ్ఛగా మేత మేపుకునే హక్కును సాధించాం.ఏడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల నివారణ మందులు, వ్యాక్సిన్ల పంపిణీతో పాటు కాపరులకు ప్రమాదపరిహారం సాధించడంలో సంఘం కీలక భూమిక పోషించిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన రూ.2 లక్షల నగదు బదిలీ ఆమెని అమలు చేయాలని, మృతి చెందిన కాపరులకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చింతకింది అశోక్, పెరుమళ్ల శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, కసరబోయిన కుమారస్వామి, చిలపాక మొగిలి, కావటి ఐలయ్య, కొల్లూరి మల్లయ్య, ఇట్టబోయిన అశోక్, అందే వెంకట రాములు, కాసాని కుమారస్వామి, కుర్రు రవికుమార్, కుక్కల రాజు, కసరబోయిన రాజకుమార్, దేనబోయిన రజనీకాంత్, బోయిని శ్రీకాంత్, కుక్కల అశోక్, కుక్కల సాంబరాజు, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి సోమవారం మండలంలో ప్రజావాణి కార్యక్రమం

**శాయంపేట ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** ఇకనుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో ఫణి చంద్ర తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు మండలంలోని ఎంపీడీవో కార్యాలయము సమావేశ మందిరంలో ప్రతి సోమవారము ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రజావాణి కార్యక్రమము నిర్వహించబడుతుందన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో సమస్త మండల శాఖ అధికారులు హాజరవుతారు, కావున ప్రజల సమస్యలపై అర్జీలు ఫిర్యాదులు వినతులు స్వీకరించబడుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సల్లంగా చూసే ముత్యాలమ్మ తల్లికి.. బంగారుకళ్లు సమర్పణ

నకిరేకల్,ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : నకిరేకల్ పట్టణంలో బోనాల మహోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం లోని అమ్మవారి మూల విరాట్ కు భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు,కాళికామాత దేవాలయ చైర్మన్ గర్రె



మురళీమోహన్–ప్రభావతి దంపతులు బంగారు కళ్లను, చీరను సమర్పించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పన్నాల రాఘవరెడ్డి , కాంగ్రెస్ నాయకుడు చెవుగొని శ్రీనివాస్, కాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్దీపన ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల శిక్షణ

నకిరేకల్, ఆగస్టు 16: ప్రజా జ్యోతి.

ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం ఆదివారం ప్రారంభించారు. అన్ని రకాల





పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌ను 2015లో ప్రారంభించి, అప్పటి నుంచి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన పాఠశాలను ఏర్పాటు చేసి ఉచిత విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. కరోనా సమయంలో కషాయ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన కిట్లను పంపిణీ చేశామని, మృతుల అంత్యక్రియల్లోనూ దగ్గరుండి మానవతా సేవలు అందించామని గుర్తు చేశారు.

నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని, నకిరేకల్ పట్టణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉచిత శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, వారి లక్ష్య సాధనకు అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, సీనియర్ నాయకులు పూజర్ల శంభయ్య, చామల శ్రీనివాస్, నాగులవంచ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, ఆర్‌సీ రెడ్డి కోచింగ్ అధ్యాపకులు వేముల సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు గాదగోని కొండయ్య, టౌన్ అధ్యక్షుడు లింగాల వెంకన్న, ఉద్దీపన కోఆర్డినేటర్ చెరుకు సతీశ్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగలో దైద రవీందర్

నకిరేకల్, ఆగస్టు 16: ప్రజా జ్యోతి:

నకిరేకల్ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన





కార్యదర్శి దైద రవీందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నకిరేకల్ పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల నాగయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

చివ్వెంల ఆగస్టు 16(ప్రజాజ్యోతి): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందనీ చివ్వెంల ఎంపీడీవో తెలిపారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ క్రమంలో ఆగస్టు 17,సోమవారం ఉదయం 10 గంటలకు చివెంల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు.మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు,వినతులను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అధికారులు సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్మార్ట్ రేషన్ కార్డుపై ప్రధాని మోదీ ఫొటో పెట్టాలి

కేతేపల్లి ఆగస్టు 16 ప్రజా జ్యోతి:

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా ముద్రించాలని బీజేపీ జిల్లా ఓబీసీ నాయకులు తాడోజు నరసింహచారి డిమాండ్ చేశారు. పేదలకు అందుతున్న రేషన్ బియ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, స్మార్ట్ రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫొటోలను మాత్రమే ముద్రించడం సరికాదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ నేషన్–వన్ రేషన్ కార్డు విధానం ద్వారా దేశవ్యాప్తంగా రేషన్ పంపిణీలో పారదర్శకత, పోర్టబిలిటీకి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచిత ఆహార



ధాన్యాల సరఫరా కోసం భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో, రేషన్ కార్డుపై ప్రధాని మోదీ ఫొటోకు కూడా స్థానం కల్పించాలని నరసింహచారి కోరారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించకుండా, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. రేషన్ కార్డులపై రాజకీయ రంగు పులమడం తగదని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముందే ప్రధాని మోదీ ఫొటోను కూడా ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16(ప్రజాజ్యోతి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహా



లతో జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కోరారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని బేచిరాగ్ మాధారంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో 16వ వార్డు కౌన్సిలర్ షేక్ జహీర్ ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,గుణగంటి హేమ సతీష్,నిమ్మల కీర్తి లవన్,కుంభం రాజేందర్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్,శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

గుండాల, ఆగస్టు 16(ప్రజా జ్యోతి):

ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలను గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవిస్తూ, ప్రజలకు మరింత సేవ



చేయాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాచిల్ల సర్పంచ్ అలంశెట్టి మహేష్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షుడు గిరికత్తుల శ్రీనివాస్, బబ్బురి సుధాకర్, తాండ్ర శోభన్ బాబు, చెన్నారెడ్డి, పంగ సతీష్ రెడ్డి, నాగెల్లి రమేష్, అన్నేపర్తి భిక్షం,అట్ల రంజిత్ రెడ్డి, కొమ్మగల్లదయాకర్, వంగూరు అనిల్, కారుపోతుల సాయికుమార్, ఆవుల శివ, శ్రీరాముల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుట్టు మిషన్లతో మహిళలకు ఆర్థిక భరోసా!

భువనగిరి, ఆగస్ట్ 16(ప్రజాజ్యోతి:

మహిళా సాధికారతకు 'ఇందిరమ్మ' భరోసా.. 23వ వార్డులో అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి,స్వయం ఉపాధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న,ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు'పథకాన్ని అర్హులైన మహిళలు సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ వార్డు పరిధిలోని వివిధ కాలనీల్లో నివసిస్తున్న అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టు మిషన్‌ను 100 'శాతం సబ్సిడీపై ఉచితంగా అందించడం ద్వారా మహిళలకు ఇంటి వద్దే ఉపాధి కల్పించే దిశగా కీలక అడుగు వేసిందన్నారు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు, గృహజ్యోతి,స్మార్ట్ రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పూజిత జహంగీర్ తెలిపారు.

## నకిరేకల్ పట్టణంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

నకిరేకల్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి ):

నకిరేకల్ పట్టణంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,





ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ సందర్భంగా పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ పన్నాల రాఘవరెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చెవుగోని శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణంలో అత్యంత వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి బోనాలు

నకిరేకల్, ఆగస్టు 16: ప్రజా జ్యోతి:

నకిరేకల్ పట్టణంలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్నరాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా నల్లగాటి ప్రసన్నరాజ్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ



ప్రజలందరికీ ముత్యాలమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముత్యాలమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్‌స్టాప్‌ల దుస్థితి.. ప్రయాణికుల పాట్లు!

### కనీస సౌకర్యాలు కరువు.. కొన్ని బస్సులు ఆగని వైనం.. మంత్రి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించాలంటున్న ప్రజలు

గరిడేపల్లి,ఆగస్టు 16(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని బస్‌స్టాప్ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు అందించలేని దుస్థితిలో ఉంది.బస్సుల కోసం ఎదురుచూసే ప్రయాణికులకు సరైన షెల్టర్లు,కూర్చునే బెంచీలు, తాగునీరు,మరుగుదొడ్డి, మూత్రశాలలు,రాత్రివేళల్లో వెలుతురు వంటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. బస్‌స్టాప్‌లు ఉన్నా.. ప్రయాణికులకు మాత్రం సౌకర్యాలు లేని పరిస్థితి నెలకొంది

**ఎండ.. వాన.. రోడ్డుపైనే నిరీక్షణ**

ఎండ తీవ్రంగా ఉన్న సమయం లో నీడ కోసం,వర్షం కురిసినప్పు డు తలదాచుకునేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, విద్యార్థుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది.సరైన సీటింగ్ సౌకర్యం లేక చాలామంది రోడ్డు పక్కనే నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది.

**బస్సు వస్తుంది.. కానీ ఆగుతుందా?**

కొన్ని బస్సులు బస్‌స్టాప్ వద్ద ఆగకుండా వెళ్లిపోతున్నాయనే ఆరోపణలు ప్రయాణికుల నుంచి వినిపిస్తున్నాయి.బస్సు వస్తుంద న్న ఆశతో ఎదురుచూసిన ప్రయాణికులకు బస్సు ఆపకుండా వెళ్లిపోవడంతో తదుపరి బస్సు కోసం మరింత సమయం వేచి చూడాల్సి వస్తోంది.బస్‌స్టాప్‌లో బస్సు ఆగకపోతే ప్రయాణికులు ఎక్కడ ఎక్కాలి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్‌స్టాప్ వద్ద బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రాత్రివేళ భద్రతపై ఆందోళన**

బస్‌స్టాప్ వద్ద సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రివేళ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సు కోసం వేచి ఉండే సమయంలో చీకట్లో నిలబడాల్సి వస్తోందని స్థానికు లు చెబుతున్నారు.బస్‌స్టాప్‌ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**మంత్రి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించాలి**

ప్రజా రవాణాలో కీలకమైన బస్‌స్టాప్‌ల



అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు కేటాయిస్తే బెంచీలు,తాగునీరు, లైటింగ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు.

బస్‌స్టాప్‌ల దుస్థితిని అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలి

బస్‌స్టాప్‌ల దుస్థితిని అధికారు లు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని,బస్సులు ఆగేలా ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేయాలని, అభివృద్ధి పనులకు మంత్రి నిధులు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బస్‌స్టాప్‌లు పేరుకే కాదు.. ప్రయాణికులకు ఉపయోగపడే లా ఉండాలనీ ప్రయాణికులు కోరుతున్నారు.

**రెండు వైపుల బస్సులు వచ్చే విధంగా చూడాలి**

గరిడేపల్లి మండలంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఇటీవల నిర్మించిన నాలుగు లైన్ల రోడ్డు కారణంగా ఒకవైపు వెళ్లే బస్సులు మాత్రమే బస్టాండ్ లోకి వచ్చే అవకాశం ఉంది,కోదాడ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి రావడం లేదు.ఫోర్ వే రోడ్డు నిర్మించే సమయంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు వెళ్లేందుకు యూటర్న్ వదిలివేయాల్సి ఉండగా ఎన్ హెచ్ 167 నిర్మించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఒకవైపు మాత్రమే యూటర్న్ ఉంచి, మరోవైపు మధ్యలో రైలింగ్ ఏర్పాటు చేశారు. దీంతో మిర్యాలగూడ వైపు వెళ్లే బస్సులు బస్టాండ్ లోనికి రాలేకపోతున్నాయి. దీనిని ఆర్టీసీ అధికారులు దృష్టిలో పెట్టుకొని ఎన్ హెచ్ 167 అధికారులతో చర్చించి బస్సులు వెళ్లే విధంగా మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించాలని ప్రయాణికులు, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఉన్నత స్థాయి అధికారులను ఆదేశిస్తే వెంటనే మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించే అవకాశం ఉంటుందని మండల నాయకులు చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులతో కలిసి మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**కోదాడ డిపో మేనేజర్ వివరణ :**

గరిడేపల్లి బస్టాండ్ ను వినియోగంలోకి తేవడం ప్రయాణికులు సహకరించిన పట్ల కోదాడ బస్ డిపో మేనేజర్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని బస్సులు బస్ స్టేషన్ ఆవరణలోకి వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే బస్సు డ్రైవర్ లందరికీ గరిడేపల్లి బస్ స్టేషన్ లోకి వెళ్లి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా బస్టాండ్ లోకి వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా ఆర్టీసీ బస్సులు వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అన్ని డిపోల కు చెందిన బస్సు డ్రైవర్లు సహకరించి గరిడేపల్లి బస్ స్టేషన్ లోకి తప్పనిసరిగా బస్సులు వెళ్లి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.

**ప్రయాణికులు సహకరించాలి – గరిడేపల్లి ఎస్సై**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రారంభమైంది కాబట్టి ఇకనుంచి పోలీస్ స్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపవద్దని గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కోరారు. ప్రయాణికులంతా బస్టాండ్ లోకి వెళ్లి బస్సులు ఎక్కాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై బస్సులు ఆగటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు ప్రజలు సహకరించి వినియోగంలోకి వచ్చిన ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లి బస్సులు ఎక్కాలని ఆయన కోరారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, సిబ్బంది పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

## దిష్టి తగలకుండా రైతు వినూత్న ఆలోచన







**పోతంగల్, ప్రజా జ్యోతి, ఆగస్టు 16** పోతంగల్ మండల కేంద్రంలోని మారుతి అనే రైతు తను పండించే కూరగాయల పంటకు దిష్టి తగలకుండా ఈ రైతు మాత్రం వినూత్నంగా ఆలోచించి తన కూరగాయల తోటలో మహిళల చిత్రాలను ఏర్పాటు చేశాడు. తన పొలంలో ఏర్పాటుచేసిన ఈ చిత్రాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. మండల పరిధిలోని రైతు తన పొలంలో టమాట, పచ్చిమిర్చి తదితర కూరగాయల పంటలను సాగు చేస్తున్నాడు. నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ పద్ధతిని అవలంబిస్తూ పంటలను సాగు చేస్తున్నాడు. పంటకు నరుల దిష్టి తగలకుండా పొలం మధ్యలో, చుట్టుపక్కల మహిళల చిత్రాలను కర్రలకు అమర్చి ఏర్పాటు చేశాడు. కొత్తగా నిర్మించే భవనాలకు దిష్టి తగలకుండా బొమ్మలను ఏర్పాటు చేసే విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, తన పొలంలోని ఇలా ఏర్పాటు చేసినట్లు రైతు తెలిపాడు. ప్రస్తుతం పంటల ఆశాజనకంగా ఉండడంతో రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించేందుకు డ్రిప్ విధానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు. వ్యవసాయ అధికారులు తనకు మరింత చేయూతనిచ్చి, ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, పరికరాలు తదితరాలను సబ్సిడీపై అందిస్తే మరింత విస్తీర్ణంలో కొత్త పంటలు సాగు చేస్తానని కోరుతున్నాడు.

### బాల్కొండ మండల బీసీ బాలుర

## వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

### వసతి గృహ పరిసరాలను, సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్



**బాల్కొండ,(ప్రజాజ్యోతి) ఆగస్ట్ 16** బాల్కొండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో సర్పంచ్ గాండ్ల రాజేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు, బెడ్ షీట్లు,స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలందరూ కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. పంపిణీ అనంతరం వసతి గృహంలోని పరిసరాలను, వంటగదిని,వాష్ రూమ్,టాయిలెట్ల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవీన్,వార్డెన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

- కమ్మర్పల్లి మండలం కొనపూర్, కేసి తండా నుండి బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన మాజీమంత్రి,ఎమ్మెల్యే వేముల
- కాంగ్రెస్ మోసపూరిత పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్
- మళ్లీ కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెస్తాయి
- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**వేల్పూర్,(ప్రజా జ్యోతి) ఆగస్టు16** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్‌పై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామరక్ష అని ఆయన స్పష్టం చేశారు. కమ్మర్పల్లి మండల కొనపూర్,కే సి తండా కు చెందిన సీనియర్ నాయకులు లకావత్ కన్నయ్య,చిలివేరి సత్యనారాయణ, తండా పెద్దమనిషి దేవులునాయక్,గుగ్ల వత్ శ్రీనివాస్ నాయకత్వంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజాగౌడ్ మరియు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో వేల్పూర్ లో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ.. ఎన్నికల వేళ మహిళలకు నెలకు 2,500 ఇస్తామని, పింఛన్లను 2,000 నుంచి 4,000కు పెంచుతామని, 500కే గ్యాస్ సిలిండర్ మరియు కల్యాణలక్ష్మిత్ో పాటు తులం బంగారం ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయింది. వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు, సాధారణ రైతులకు రేవంత్ సర్కార్ తీరని అన్యాయం చేస్తోంది.

2 లక్షల రుణమాఫీ సగం మంది రైతులకు కూడా అందలేదు. కేసీఆర్ గారి హయాంలో నిరంతరాయంగా అందిన రైతుబంధును 15,000కు పెంచుతామని చెప్పి, ఉన్న 10,000ను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఎగ్గొట్టి రైతులను ఆగం చేసారు. గతంలో ఫోన్ చేయగానే పొలాల వద్దకే ఎరువులు చేరే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో యాప్‌ల పేరుతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారు. యూరియా,ఎరువుల కోసం అన్నదాతలు రోడ్లపై నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సరైన నిర్వహణ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారు. గతంలో లగచర్ల లో లంబాడాల భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పోరాడి వారి హక్కులను కాపాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి,అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ప్రతిరోజూ గుర్తు చేసుకుంటున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి పోయి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటినీ రాబోయే రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తండా ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ఒక అన్నగా,తమ్ముడిగా అండగా ఉంటానని, గిరిజన సోదరీమణులు కోరిన విధంగా త్వరలో జరిగే తీజ్ పండుగ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉతకం నర్సయ్య,బడాలా రమేష్ పిఎసిఎస్ చైర్మన్, బడాలా రాజారెడ్డి, పుర్కుటపు చిన్నారెడ్డి, పురుషోత్తం,జాల రాజు, పాలేపు గంగారెడ్డి,బోట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరిలో దేశభక్తి పెంపొందాలి..!

### – దత్తగిరి పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్





**జహీరాబాద్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి న్యూస్)** బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. వేడుకల్లో బర్దిపూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు దత్తగిరి ఆశ్రమ వేదపాఠశాల విద్యార్థు లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆశ్రమ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో సందడిగా మారింది.

### ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం



**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యశీ కోసం పోరాడిన మహానియుల త్యాగాలను స్మరించుకుంటు, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలసి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రా రెడ్డి, శివ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, యస్. గోపాల్, యండి.సలీమ్, హసన్ పర్వాన, చెంగల్ జైపాల్, యం.మల్లేశం, యస్.శ్రీనివాస్, పాండు, కె.మల్లేశం, ముబిన్, సంగీత, గోపాల్, జగన్నాథ్ రెడ్డి, మల్లేష్, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్, రాజు, క్రిష్ణ, జగన్, శేఖర్, శ్రీనివాస్, అశోక్, మోహన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అన్నసాగర్ దర్గా ఉర్సు ప్రారంభం



**అందోల్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** అన్నసాగర్ దర్గా 79వ ఉర్సే షరీఫ్ వార్షిక ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా పీఠాధిపతి బాధ్యతలు చేపట్టిన కుత్బోద్దీన్ ఉస్సేన్ శుత్తారిని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శాలువాతో సత్కరించారు. అనంతరం దర్గా తరపున క్రాంతి కిరణ్‌తో పాటు ఆయన వెంట ఉన్న బీఆర్ఎస్ నాయకులు పి. జైపాల్ రెడ్డి పి. నారాయణ ముదిరాజ్, పట్లూరి శివశేఖర్, డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, బిర్ల శంకర్, రఫీక్‌లను సన్మానించారు. పీఠాధిపతి వారికి ఆశీర్వచనాలు అందించారు. ఉర్సు ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి.

## ఘనంగా బూచినెల్లి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచినెల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు చేరుకొని త్రివర్ణ పతాకాన్ని చేతిలో పట్టుకొని పాఠశాల నుండి గ్రామంలో దేశభక్తి నినాదాలు చేస్తూ వీధి వీధిన తిరుగుతూ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరులకు స్మరిస్తూ వారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు తదుపరి పాఠశాలలకు చేరుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లాల్లయ్య ఎగుర వేయగా విద్యార్థులు జాతీయగీతం ఆలపించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు అధ్యక్షతన జరిగినది. విద్యార్థుల ఆట పాట మరి సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ మాట్లాడు తూ స్వాతంత్ర పోరాటంలో 'వందేమాతరం' మరియు 'ఏక్ హృదయ హో భారతజనని'అనే నినాదాలతో స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గత మార్చిలో పదవ తరగతి పరీక్షలలో మా పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన డి సహస్ర సి సమంత బి హెప్సిబా ఏ వీణ కుమారి ఎం అమూల్య ఎం సాంసన్ లను హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ఆధ్వర్యంలోశాలువా మెమొంటో మరియు ప్రశంస పత్రాలతో సన్మానించారు. ముఖ్యంగా ఈ సంవత్సరం 10వ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు సంస్థ తరఫున ఐడి కార్డులు ప్రధానం చేశారు మరియు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు జూన్ జూలై మాసంలో 100% హాజరు కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్ శ్రీమతి సునీత శ్రీనివాసును సంస్థ తరఫున బూచి నెల్లి గ్రామంలో ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తున్నందున మా సంస్థ తరఫున వారికి శాలువాతో సేవా రంగ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలయ్య సాహ ఉపాధ్యాయులు గోపాల్ నర్సింలు సంజీవ్ కుమార్ లక్ష్మీనారాయణ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణ





**జహీరాబాద్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి న్యూస్)** మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన ఈ చారిత్రాత్మక ఘట్టం సందర్భంగా పంచాయతీ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఎంతో గర్వకారణం. సర్పంచ్ దాసరి మచ్చెందర్ సందేశం "మన దేశ స్వేచ్ఛ కోసం, స్వతంత్ర భారత్ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత. 80 ఏళ్ల స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనం, గ్రామీణాభి వృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలి. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దడమే మనం మన దేశానికి, స్వాతంత్ర్య సమర యోధులకు ఇచ్చే నిజమైన నివాళి. గ్రామంలోని ప్రజలందరూ ఐక్యమత్యంతో మెలుగుతూ, పరిశుభ్రత, విద్య, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నాను." ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ కార్య దర్శి వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తిని చాటుదాం మన పంచాయతీ అభివృద్ధికి పునరంకితమవుదాం అని అన్నారు.

### సీఎం సభను అడ్డుకుంటారనే నెపంతో

## బీజేపీ బీజేవైఎం నాయకులు ముందస్తు అరెస్ట్



**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు హౌస్ అరెస్టుచేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంగారెడ్డిలో సీఎం కార్యక్రమం సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించ కుండా, నిరసన వ్యక్తం చేయకుండా ముందస్తు గా నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా ఉద్యమాలను అణచి వేయడం సరైన పద్ధతి కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చాలి. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టుల తో ప్రజల గొంతును నొక్కలేరు. ప్రజా సమస్యల పై తెలంగాణ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని పూల సంతోష్. శ్రీనివాస్ గౌడ్. శ్రీనివాస్ గుప్తా సుదీర్ బండారి. బొగ్గుల సంతోష్. అప్పం శ్రవణ్. నరేష్ పాటిల్. సోమ అనిల్. శ్రీకాంత్. సురేష్ పూరి. జగన్నాథ్, చందు రుషబ్ తదితరులు పాల్గొనారు.

# నేడు కలెక్టరేట్లో, ప్రజావాణి కార్యక్రమం రద్దు

మెదక్ (ప్రజాజ్యోతి) ప్రజావాణి హాల్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం.ఆర్డీవో ,తాసిల్దార్ కార్యాలయాల్లో యధావిధిగా .ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ ""మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్"" కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ నందు 17.08.2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు. మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు . అధికారులందరూ వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉన్నందున రేపు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. మండల ప్రజావాణి యధావిదంగా కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణంతో దద్దరిల్లిన మెదక్ పట్టణం





మెదక్ (ప్రజాజ్యోతి) శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం నాలుగు గంటల వరకు మెదక్ పట్టణంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి సన్నిధిలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో మెదక్ పట్టణం దద్దరిల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా వైద్య శీను వ్యవహరించారు. మెదక్ చుట్టుపక్క గ్రామాల నుంచి భజన కళాకారులు భరతనాట్య కళాకారులు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధులు మంగళ శనివారం చాలీసా పారాయణం చేసే భక్త బృందాలు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామ భక్త భజన పరివార్ అధ్యక్షులు సతీష్ పటేల్ ఆహ్వానం మేరకు మహా భజన కార్యక్రమనికి విచ్చేసిన ధర్మ రక్షక పొందరూ చికోటి ప్రవీణ్, ధర్మ ప్రచారకులు అడిగే కార్తీక్ ,రాష్ట నాయకులు కాంతరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి జి సాయికుమార్ పృథ్వీరాజ్ ప్రతాప్ రెడ్డి కోశాధికారి మంగళ రోహన్ గౌడ్ అభినయ చారి అవారి రమేష్ లోకేష్ గౌడ్ సాయి ఎల్లంకి, భరత్ విక్రమ్ కిరణ్ యాదవ్ రితీష్.

# పట్టపగలే పొల్యూషన్ వెదజాలుతున్న పరిశ్రమలు?

- - పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ అధికారులకు సెల్ఫోన్ ఏలియన్ పరిస్థితిలో ప్రభుత్వం ఉందా?
- ఉంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఎవరికి పరిచయం ఉన్నారు వారి నెంబర్లు ఎవరికి తెలుసు అనే సందేశాలు ప్రజల్లో మొదలవుతున్నాయి
- పిసిబి అధికారుల నిర్లక్ష్యమే కారణం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మారిన వారి ఫోన్ నెంబర్లు మాత్రం పరిశ్రమలకే పరిమితం
- పరిశ్రమల పొల్యూషన్ వల్ల ప్రజలకు తీవ్ర అస్వస్థత









మనోహరాబాద్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రెండవ పారిశ్రామిక ప్రాంతమైన టి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో పట్టబగలే పలు పరిశ్రమలు పొల్యూషన్ విడుదలడంతో ప్రజలకు తీవ్ర అష్టోత్తర గురవుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే ఆనుకున్న పరిశ్రమల నుంచే వాయు కాలుష్యం వెదజల్లడంతో కార్మికులు వాహనదారులు పాదాచార్యులు పొగ వల్ల ఊపిరి పీల్చుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ అశ్వద్ధత గురవుతున్నారు. పిసిబి అధికారులు నిర్లక్ష్యమే కారణం అంటూ పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉ ంటే నిత్యం పరిశ్రమలో పొల్యూషన్ చట్టం ప్రకారం తనిఖీలు చేయాల్సిన పొల్యూషన్ సంబంధిత అధికారులు మహాప్రస్థానాలు పుచ్చుకుంటున్నారని ఇప్పటివరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు బదిలీ అయినా వారి నెంబర్లు మాత్రం ఎవరికి తెలువకుండా పెట్టుకున్నారని పలువురు పలువురు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో పలువురులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ముట్టు చప్పుడు కాకుండా పరిశ్రమల వద్దకు వచ్చి నయన భయానతో పాటు చేతి కందిన కాడికి దోచుకుంటున్నారని పరిశ్రమల పని చేసే వారే సమాచారం ఇస్తున్నారు. వాయు పొల్యూషన్ శబ్ద కాలుష్యం పరిశ్రమలు తయారై మూడు చరకుల దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్న ఇటు సేఫ్టీ అధికారులు అటు లేబర్ సంబంధిత అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తనకు దోచిన కాడికి అందుకొని ప్రజల ప్రాణాలతో చెలగాట లాడుతున్నారని పలువురు విమర్శిస్తున్న మాకు జీతం ప్రభుత్వం ఇస్తుంది తప్ప ప్రజలు ఇవ్వడం లేదు కదా అని అనుకొనే ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. కొండాపూర్, కలకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, డిల్లాయి, ఈ గ్రామాల చుట్టూ విపరీతమైన పరిశ్రమలు ఉండటంతో ప్రజలు రాత్రి వేళలో నిద్రలేక అనారోగ్యాల పాలవుతున్న శబ్ద కాలుష్యం మాత్రం విపరీతంగా వస్తుందని ఆయా గ్రామాల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యంతో రోడ్డుపై వెళ్లాలంటే పొగ తూర్పు పోయి వాహనపై వెళ్లాలంటే కళ్ళల్లోకి వాయిస్ కాలుష్యం ద్వారా వచ్చే పోగా చురుకు పోతుందని వాహనదారులు వాపోతున్నారు. పలు పరిశ్రమలలో తయారయ్యే ముడిచారుకుల దుర్వాసనతో పరిశ్రమలలో పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు పరిశ్రమ పక్క నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పిసిబి అధికారులపై పరిశ్రమ యజమాన్యాలపై మండిపడుతూ పిసిబి అధికారులు ఉ న్నారా లేక వారి వంతు వాట తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేకపోతే సంబంధిత అధికారులు సరైన పని రీతి పని చేయరని పలువురు వాపోతున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి







మెదక్ (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో పలు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి, పట్లోళ్ల శశిధర్‌రెడ్డితో కలిసి ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. గాంధారిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూచిన్ పల్లి విష్ణువర్ధన్‌రెడ్డి తల్లి సువర్ణ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా శానాయిపల్లికి చెందిన కర్రి పెద్ద వెంకయ్య కుటుంబాన్ని, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల గోపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఇరు కుటుంబాలకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విశ్వవర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, నాయకులు మహిపాల్‌రావు, ప్రభుగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం











మెదక్ (ప్రజాజ్యోతి), మెదక్ తెలంగాణ రక్షణ సేన--టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్‌ఆధ్వర్యంలో, సింధు హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ వారి సహకారంతో మహిళల కోసం ప్రత్యేక ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఆదివారం, ఆగస్టు 16, 2026న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మెదక్‌లోని పిల్లికోటియాల బస్తీ దవాఖాన, డబుల్ బెడ్‌రూమ్ వద్ద నిర్వహించబడింది. ఈ సందర్భంగా బట్టి అజయ్ గారు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఇలాంటి ఉచిత వైద్య సేవలు ఎంతో ఉ పయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఒక్కో మహిళకు సుమారు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ముఖ్యంగా చెస్ట్ ఎక్స్‌రే, మామోగ్రామ్‌తో పాటు మహిళలకు సంబంధించిన వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన మహిళలకు సింధు హాస్పిటల్స్‌లో ఉచితంగా సర్జరీలు, చికిత్స అందించే కార్యక్రమాన్ని కూడా బట్టి అజయ్ గారు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన--టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పా రమేష్, నందకిశోర్, కాసాపురం అశోక్, జంగం నాగరాజు, వేపూరి శ్రీనివాస్, ప్రేమ్, మధు కార్తీక్, ముహమ్మద్ సమీర్, జుబేర్, సాయి, రిజ్వాన్, చంద్రపాల్ సార్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే సింధు హాస్పిటల్స్ యాజమాన్యం, స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు శిబిరంలో పాల్గొని మహిళలకు వైద్య సేవలు అందించారు. ప్రజాసేవే లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని బట్టి అజయ్ తెలిపారు. రానున్న వారాల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి క్యాటరాక్ట్ (కంటి శుక్లం) సర్జరీలు మరియు ఇతర కంటి శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా అందించే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు.

# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు16 (ప్రజాజ్యోతి):- ఆగస్టు 23వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే సిద్దిపేట నియోజకవర్గ ప్రాంత పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలోహాజరై జయప్రదం చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరిగిన సిపిఎం సిద్దిపేట నియోజకవర్గ ప్రాంత మండల బాధితుల సమావేశానికి హాజరైన సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నయా ఉ దారవాద పాసిస్టు వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల్ని తీవ్రతరం చేయడానికి పార్టీ సభ్యులను అందుకు అనుగుణంగా రాజకీయ చైతన్యాన్ని నింపడానికి పార్టీ సభ్యులందరికీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులు సిద్దిపేట నియోజకవర్గ ప్రాంతం తో పాటు బెజ్జంకి కోహెడ హుస్నాబాద్ అక్కన్నపేట కొండపాక మండలాల పార్టీ సభ్యులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య, బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, సిద్దిపేట రూరల్ మండలం కార్యదర్శి మామిడాల కనకయ్య, చిన్నకోడూరు మండల నాయకులు చెల్లారపు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కొమ్మూరి



చేర్యాల ఆగస్టు 16(ప్రజాజ్యోతి): జనగామ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదివారం చేర్యాల మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. చేర్యాల పట్టణానికి చెందిన బండ్ల వేణు సోదరి వివాహ వేడుకకు కొమ్మూరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మా వాటా అంతే..





- అన్ని రంగాల్లో మా వాటా మాకు దక్కాల్సిందే
- మున్నూరు కాపులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉంది
- మున్నూరు కాపు సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుర్రప్పగారి రాజులు


దుబ్బాక ప్రతినిధి , ఆగస్టు 16, (ప్రజా జ్యోతి): విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన వాటా దక్కాల్సిందేనని మున్నూరు కాపు సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుర్రప్పగారి రాజులు డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని, మేమెంతో మాకంతే అన్న నినాదంతో మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి మన వాటాను దక్కించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ ఆదేశాల మేరకు ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలోని మున్నూరు కాపు పటేల్ సంఘంలో సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుర్రప్పగారి రాజులు, ఉపాధ్యక్షులు బండి మధుసూదన్, ప్రచార కార్యదర్శి మడిపల్లి బాపయ్య, సహాయ కార్యదర్శి కుమార్, కార్యవర్గ సభ్యులు ఆకుల మహేందర్, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నాయకం సత్యనారాయణ, ఆర్థిక సంఘం సభ్యులు బుస్స మన్మోహన్, దుబ్బాక నియోజకవర్గం కో ఆర్డినేటర్ బుస్స ప్రవీణ్ లను దుబ్బాక మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజులు దుబ్బాక మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలేవైనా బీసీల ఓట్లతో అధికారం చేజిక్కించుకుని బీసీలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. బీసీ లలోని అత్యధిక జనాభా ఉన్న కులాల మధ్య రాజకీయ పార్టీలు విభేదాలు సృష్టించి తమ ఐక్యతను విచ్చినం చేస్తున్నాయని మండిపడ్డారు. పూర్వీకుల నుంచి నేటి వరకు తమ కులస్తులు వ్యవసాయమే ఆధారంగా జీవించారని తెలిపారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా మున్నూరు కాపులు చైతన్యవంతులవుతున్నారని, అందుకు దుబ్బాక మున్నూరు కాపు సంఘమే నిదర్శనం అని పేర్కొంటూ కొనియాడారు. ఏ రాజకీయ పార్టీలో పనిచేస్తున్న కూడా తామంతా ఒక్కటే అని తమ సంఘం మున్నూరు కాపు సంఘం అని స్పష్టం చేశారు. మున్నూరు కాపు లు ఐక్యంగా ఉంటూ రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేస్తామని చెప్పి నేటికీ చేయకపోవడం బీసీల పట్ల కపట ప్రేమ చూపటమేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హైదరాబాదులో తమ సంఘానికి భూమిని ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఆ సంఘ నిర్మాణానికి నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగం, రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి బాలకిషన్, కోశాధికారి ఆకుల వెంకటేష్, సభ్యులు ఆకుల దేవేందర్, కొట్టె నారాయణ, నక్క శ్రీనివాస్, ఆధారి వెంకటి, నక్క బాలవెంకన్న,బుస్స ప్రవీణ్, బండి రాజయ్య, శెట్టి దేవరాజ్,లచ్చయ్య పలువురు పాల్గొన్నారు.



- కూకట్‌పల్లిలో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం
- ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు కబ్జా ఆరోపణలు
- రద్దు ఉత్తర్వులు కాగితాలకే పరిమితం? అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం
- టౌన్ ప్లానింగ్ నుంచి ఉన్నతాధికారుల వరకు 'ముడుపుల' ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్

# పర్మిషన్ రద్దు చేసినా... నిర్మాణం ఆగుతుందా?





**కూకట్‌పల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై మరోసారి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తించి అనుమతిని రద్దు చేసినప్పటికీ, అదే ప్రదేశంలో బహుళ అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుండటం స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది. అధికారికంగా అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

అనుమతి రద్దయినా నిర్మాణం కొనసాగుతున్న అనిశ్చితి!?

కూకట్‌పల్లి సర్కిల్--52 పరిధిలోని బాలాజీనగర్‌లో సర్వే నంబర్ 1084, ప్లాట్ నంబర్ 15-21-150/104లో ఆంజు కుమారి వైష్ణవ్ యజమాని/నిర్మాణదారుగా పేర్కొంటున్న భవన నిర్మాణంపై వివాదం నెలకొంది. తొలుత పార్కింగ్ కోసం స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, సంబంధిత స్థలం ఓపెన్ స్పేస్ జోన్‌లో ఉండటంతో పాటు మాస్టర్ ప్లాన్ రహదారి పరిధిలోకి వస్తుందని, అలాగే 2020 కటాఫ్ తేదీ తర్వాత నమోదైన అనధికార లేఅవుట్‌కు సంబంధించినదిగా అధికారులు గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2024 జూన్ 26న సంబంధిత అనుమతిని అధికారులు రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులు ఆగకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రద్దు ఉత్తర్వులు కాగితాలకేనా? :** అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేని నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అధికారులు ఇప్పటివరకు ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు. "అనుమతి రద్దు చేసినా నిర్మాణం ఎలా కొనసాగుతోంది? అధికారులు నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు?" అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. నిర్మాణ దారుడికి అధికారుల నుంచి పరోక్ష సహకారం అందుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**ముడుపుల వ్యవహారం'పై తీవ్ర ఆరోపణలు :** ఈ వ్యవహారంలో కింది స్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు 'ప్యాకేజీ' పేరుతో ముడుపుల వ్యవహారం నడిచిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి రద్దు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని అమలు చేయకుండా నిర్మాణానికి అవకాశం కల్పించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

"పర్మిషన్ రద్దు కాగితాలపై మాత్రమే చూపించి, నిర్మాణాన్ని మాత్రం కొనసాగనిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే, అధికారులకు ముడుపులు అందాయనే ఆరోపణలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**మాస్టర్ ప్లాన్ రోడ్డు సంగతేంటి? :** ఈ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నుంచి మాస్టర్ ప్లాన్ రహదారి వెళ్లే అవకాశం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. మాస్టర్ ప్లాన్ రోడ్లను భవిష్యత్ ప్రజా అవసరాల కోసం రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అలాంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇస్తే భవిష్యత్‌లో రహదారి విస్తరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా ఓపెన్ స్పేస్ ప్రాంతం ఆక్రమణకు గురైతే స్థానికులకు అందాల్సిన ప్రజా సౌకర్యాలపై ప్రభావం పడుతుందని వారు పేర్కొంటున్నారు.

**నియోజకవర్గంలో 'హైడ్రా' ఎక్కడ? :** ప్రభుత్వ స్థలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన స్థలాల పరిరక్షణలో చర్యలు తీసుకుంటున్న హైడ్రా దృష్టికి ఈ నిర్మాణం ఎందుకు రాలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


"సామాన్యుల చిన్న నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించే అధికారులు, భారీ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని వారు నిలదీస్తున్నారు. ఓపెన్ స్పేస్ లేదా మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిధిలో నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విజిలెన్స్ విచారణకు డిమాండ్. ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగిందో, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో విచారించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఈ క్రమంలో స్థానికుల ప్రధాన డిమాండ్లు :** సర్కిల్--52 టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణంపై తక్షణమే సమగ్ర తనిఖీ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే నిర్మాణాన్ని నిలిపివేయాలి. అనుమతి రద్దు ఉత్తర్వులు అమల్లో ఉంటే వాటిని కఠినంగా అమలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు ఆక్రమణ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించాలి. ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. నిర్మాణానికి సంబంధించి జారీ చేసిన అనుమతులు, రద్దు ఉత్తర్వులు, తదుపరి తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు వెల్లడించాలి. అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

**పర్మిషన్ రద్దు చేసినా... ఆగుతామా ఏంటి? :** కూకట్‌పల్లిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో మరింత మంది నిర్మాణదారులు నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి రద్దు చేసినా నిర్మాణం కొనసాగితే... అధికారుల ఆదేశాలకు విలువ ఏమిటి? ఓపెన్ స్పేస్, మాస్టర్ ప్లాన్ రోడ్డు రక్షణలో అధికారులు విఫలమైతే బాధ్యత ఎవరిది?

**అక్రమ నిర్మాణంపై చర్యలు ఎప్పుడు? :** అనే ప్రశ్నలు ఇప్పుడు కూకట్‌పల్లి ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



**యాలాల్ ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** జుంటుపల్లిగ్రామంలో నూతన గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు సమావేశమై కమిటీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎం ఆంజనేయులు నర్సింలు పెద్దలు,కమిటీ సభ్యులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కమిటీ తరఫున కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో కమిటీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణిశ్రీ రమేష్ గౌడ్ యాలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూరు వీరేశం జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ మాజీ మండల అధ్యక్షుడు అయ్యంగారి బీమప్ప చెన్నారం పవన్ రెడ్డి అకంపల్లి తిమ్మాయిపల్లి సర్పంచ్అమర్నాథ్ రెడ్డి అచ్యుతాపూర్ మసూద్ రెడ్డి గ్రామ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ ,కలాల్ చంద్రశేఖర్ గౌడ్, విజయ్ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

- సర్పంచ్ హరిత రాఘవేందర్, డాక్టర్ సంపత్ కుమార్



**బషీరాబాద్, ఆగస్టు 16, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశింపూర్ గ్రామానికి చెందిన చింతకింది రాజు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ హరిత రాఘవేందర్, తాండూర్ బాలాజీ హాస్పిటల్ డాక్టర్ సంపత్ కుమార్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ హరిత రాఘవేందర్ రూ.5,000, డాక్టర్ సంపత్ కుమార్ రూ.3,000 చొప్పున మొత్తం రూ.8,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసమ్మ నర్సింలు, శ్రీనివాస్, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 30న పరిగిలో బీఎంపీ తెలంగాణ 6వ మహాసభ

- బహుజన సమాజం పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలి -- పాత్లావత్ గట్యా నాయక్



**పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభను ఈ నెల 30న పరిగి పట్టణంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పాత్లావత్ గట్యా నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మూలనివాసి బహుజన సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రానున్న జనగణనలో ఓబీసీ కులగణనకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయడం, ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించడం, రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టబద్ధంగా అమలు చేయడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ అధ్యక్షుడు రవీందర్ నాయక్, ఓబీసీ మోర్చా నాయకుడు చేర్క సత్తయ్య, బీఎంపీ నాయకులు మూడవత్ రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి తలకొండపల్లిలో 'ప్రజావాణి'



**తలకొండపల్లి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నేటి నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో సీతారావమ్మ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద కొనసాగుతుందని ఆమె తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఎంపీడీవో సీతారావమ్మ సూచించారు.మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.రేషన్ కార్డులు,పెన్షన్లు,ఆరోగ్యశ్రీ,రైతు బంధు,ఇందిరమ్మ ఇళ్లు,విద్య,వైద్యం తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను ఈ ప్రజావాణిలో స్వీకరిస్తామని వెల్లడించారు.రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తమ సమస్యలు,వినతులను నేరుగా అధికారులకు అందజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను ఎంపీడీవో సీతారావమ్మ కోరారు.

## కేఎల్‌హెచ్ క్యాంపస్‌లలో ఘనంగా వేడుకలు



**హైదరాబాద్, ఆగస్ట్ 16 (ప్రజా జ్యోతి) :** నగరంలోని కేఎల్‌హెచ్ క్యాంపస్‌లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్యాంపస్‌లో ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్హత కలిగిన క్యాడెట్లకు ఎన్‌సీసీ 'బి' సర్టిఫికెట్లు అందజేశారు. కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్.కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ యువత విద్య, ఆవిష్కరణలు, సాంకేతికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌తో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అజీజ్‌నగర్ ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ, బాచుపల్లి ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు, కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ ప్రొ.డా.ఆనంద్ బెతపూడి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

# కాంగ్రెస్‌లో సంస్థాగత కదలికలు

- గాంధీభవన్‌లో వికారాబాద్‌పై కీలక సమీక్ష
- హాజరైన మీనాక్షి నటరాజన్





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు16(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ఆదివారం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సంస్థాగత వ్యవహారాలను పటిష్టం చేయడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యక్రమాలు, నాయకుల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ బుయ్యని మనోహర్ రెడ్డి, ఏఐసీసీ యువజన కాంగ్రెస్ నాయకుడు కొల్కుంద సంతోష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్లు నీరజ బాల్ రెడ్డి, గడ్డం అనన్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కోటపల్లి సంతోష, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా ఆమీర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరామ్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలి

## పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి వెన్నంటే ఉంటాం





**యాచారం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి జెడ్పి హైస్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి కుమార్తె అక్షయ తక్కల్లపల్లి నుంచి కొత్తపల్లి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి కుమార్తె అక్షయ 8, 9, 10 తరగతి విద్యార్థినిలకు ఏడు సైకిళ్లు పంపిణీ చేశారు.

ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉండాలన్న ధీమాతో మాజీ విద్యా కమిటీ చైర్మన్ రఫీ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఐడి కార్డులు టై బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఎంబికె ఫౌండేషన్ సంతోష్ కుమార్ తన సొంత ఖర్చులతో పాఠశాలకు సౌండ్ బాక్స్ ను పంపిణీ చేశారు. వారంతా మాట్లాడుతూ పాఠశాల అభ్యున్నతి విద్యార్థుల అభివృద్ధికి తమ వంతు సహకారం వెన్నంటే ఉంటుందని చెప్పారు. విద్యార్థులంతా ప్రణాళిక బద్ధంగా ఉత్తమ ఫలితాలు సాధించేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. పాఠశాల టీచర్లు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, సర్పంచ్ చిక్కుడు వెన్నెల శేఖర్, ఉప సర్పంచ్ కాలే అనిత- రమేష్ వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా ఉపాధి అవకాశాల పోరాటాల సారధి - డివైఎఫ్ఐ

- మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ జంగయ్య
- డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- మండల కేంద్రంలో నాయకుల కరపత్రాలు విడుదల



**యాచారం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):** విద్యా ఉపాధి అవకాశాల పోరాటాల సారధి డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండ్రు భాస్కర్ ఆలంపల్లి జంగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను ఆ నాయకులు విడుదల చేశారు. ఈనెల 23న మండల కేంద్రంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు జరగనున్నాయని చెప్పారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి ఎంపిక చేయబడిన 300 మంది యువజన ఉద్యమ నాయకులు ప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు. అందరికీ విద్యా ఉపాధి అవకాశాల పేరుతో భగత్ సింగ్ వారసత్వ స్ఫూర్తితో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ప్రధానంగా యువత చెడు అలవాట్లకు బానిస అవ్వకుండా యువతలో నిరంతరం చైతన్య స్ఫూర్తిని మేల్కొల్పే దిశగా డివైఎఫ్ఐ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. యువత డ్రగ్స్, గంజాయి మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు.

కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంబాలపల్లి చరణ్, మస్కు రూపేందర్, సదానంద్ పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలి





**ఉప్పల్, ఆగస్ట 16, (ప్రజాజ్యోతి):** మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉప్పల్, బీరప్ప గడ్డ చిల్కానగర్ లో ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని పలు దేవాలయాల్లో ఆలయ కమిటీల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మొదటిగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఆదర్శనగర్ నల్ల పోచమ్మ ఆలయాల్లో చిలికానగర్ మరల మైసమ్మ, నల్ల పోచమ్మ ఆలయల్లో అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న మన్నారు, ఉప్పల్ నియోజకవర్గంలోని నల్ల పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలను పీడిస్తున్న బాధలన్నీ తొలగి పోవాలని కోరుకుంటూ ఆ చల్లని తల్లి దీవెనలను ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు అంతే కాకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఇందనూరు రవీందర్ గౌడ్, మార్క శీను, ముద్దం శ్రీనివాస్ యాదవ్, సకినాల ప్రసాద్,శ్యామ్, బంటి గౌడ్, బాలకృష్ణ గౌడ్, పలు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు భక్తులు మొదలగువారు పాల్గొన్నారు

# శ్రీలీల చేతుల మీదుగా ఘనంగా పీహెచ్‌టీ మార్కెట్ ప్రారంభం

- 210 దుకాణాలతో ఉప్పల్‌లో నూతన వస్త్ర, ఆభరణాల మార్కెట్
- ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు నేరుగా.. సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు





**ఉప్పల్,ఆగస్టు16(ప్రజాజ్యోతి) :** ఉప్పల్ బస్టాండ్ ఎదురుగా 210 దుకాణాలతో ఏర్పాటు చేసిన పీహెచ్‌టీ మార్కెట్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్‌ను ప్రారంభించారు. చేనేత, వస్త్రాలు, దుస్తులు, ఆభరణాలు తదితర ఉత్పత్తులు ఒకే చోట లభించేలా మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పీహెచ్‌టీ మార్కెట్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్యం, వనం నరసింహ, గోషిక కృష్ణ, చిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ.. ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడమే తమ లక్ష్యమన్నారు. మార్కెట్‌లో చీరలు,చేనేత,ఖాదీ, మహిళలు, పురుషులు, చిన్నారుల దుస్తులు, టైలరింగ్, ఫ్యాన్సీ, బంగారు ఆభరణాలు, హస్తకళలకు సంబంధించిన దుకాణాలు ఉన్నట్లు తెలిపారు.శ్రీలీల మార్కెట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్‌లో ఇలాంటి విస్తృతమైన షాపింగ్ వేదిక ఏర్పాటు కావడం సంతోషంగా ఉందని, పీహెచ్‌టీ మార్కెట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, దుకాణ యజమానులు, వినియోగదారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## తాడ్‌బండ్ నల్లపోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు





**బోయిన్ పల్లి, ఆగస్టు16,(ప్రజా జ్యోతి):** శ్రావణ బోనాల జాతర సందర్భంగా తాడ్‌బండ్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాన్ని మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పండు యాదవ్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రాజు రెడ్డి, రాకేష్ గణేష్, అంజనేయులు, కమలాబాయి, జయంతి, గోపి, తుపాకీ అవినాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయిలో ప్రజావాణి

కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 16 (ప్రజా జ్యోతి )
ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించే లక్ష్యంతో నేటినుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు.మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను అధికారులకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలంలో ఏసీ ఎల్‌బీ, అశ్విని తానాజీ, మానకొండూర్‌లో ఏసీ రెవెన్యూ, శ్రీనివాస్ రెడ్డి సైదాపూర్‌లో ట్రైని కలెక్టర్, చిగురుమామిడిలో డీపీఓ ప్రత్యేక అధికారిగా హాజరుకానున్నారు. హుజూరాబాద్ డివిజన్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పాల్గొంటారు.అదేవిధంగా సంబంధిత మండలాల నుంచి సీఈఓ, డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారులు కూడా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను మండల స్థాయిలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలని అధికారులు సూచించారు.

## నేడు మండల స్థాయిలో ప్రజావాణి,

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీడీఓ కృపాకర్,

ఎండపల్లి ఆగస్టు 16, ప్రజా జ్యోతి,
మండల స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు, ప్రతి సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎండపల్లి ఎంపీడీఓ కృపాకర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి మంచి వేదికగా ఉపయోగపడు తుందన్నారు.



ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అధికారులకు అందజేయాలని , సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యలను పరిశీలించి,ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని మొదటగా ఈ వేదిక గుల్లకోట గ్రామంలో రైతు వేదికలో నిర్వహించాలని అనుకున్న, అనివార్య కారణాలవల్ల చివరికి ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనే నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కృపాకర్ ఒక ప్రకటనలో కోరారు.

## ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆపన్నహస్తం

కోరుట్ల రూరల్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి)
కోరుట్ల మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో 2003–2004 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సేవాభావాన్ని చాటుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సౌకర్యార్థం 200 ప్లేట్లను పాఠశాలకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్లేట్లను పాఠశాల ప్రధానో



పాధ్యాయులు, సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డికి అందజేశారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి మండల స్థాయిలో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### మండల ప్రజలు తమ దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి
### ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు–16 ప్రజా జ్యోతి:
ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి



చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## డ్రోన్ జిల్లా యూనియన్‌కు నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్.. రైతులకు డ్రోన్ టెక్నాలజీని చేరువ చేస్తాం
### -ఎకరాకు రూ.400కే పంట మందుల పిచికారీ: యూనియన్ తీర్మానం

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి; డ్రోన్ జిల్లా యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్ బాధ్యతలు స్వీకరించారు. రైతులు, డ్రోన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారంతో పాటు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రకటించింది. స్థానికంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా సబ్బని సందీప్, క్యాషియర్‌గా చుంచు ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యారు.
కో–ఆర్డినేటర్లుగా చుంచు పెద్దిరాజ్, శ్రవణ్ కుమార్, అగోలాపు వేణు, పొన్నం హరీష్, గట్టు ప్రశాంత్, దికొండ కమురయ్య, మల్లెతుల సంతోష్, మారేటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధ్యక్షుడు అగ్గి శ్రవణ్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా పంటలకు మందులు పిచికారీ చేయడంతో పాటు పంటల పరిస్థితిని సులభంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. దీనివల్ల సమయం, కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంటల



సంరక్షణ మెరుగుపడి దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు డ్రోన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఎకరాకు రూ.400 చొప్పున పంట మందుల పిచికారీ చేయాలని యూనియన్ సమావేశంలో తీర్మానించినట్లు అగ్గి శ్రవణ్ తెలిపారు. ఇకపై యూనియన్ సభ్యులు ఈ నిర్ణయించిన ధరలకే డ్రోన్ పిచికారీ సేవలు అందించాలని సూచించారు. వ్యవసాయ రంగంతో పాటు రోడ్లు, ఇతర మౌలిక వసతుల పర్యవేక్షణలోనూ డ్రోన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక అవకాశాలపై మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు.డ్రోన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అగ్గి శ్రవణ్ హామీ ఇచ్చారు. సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని నూతన కమిటీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో డ్రోన్ జిల్లా యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు
- సూపర్వైజర్ నివేదిక ఆధారంగా చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి; ఓదెల–II అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిర్లక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు



అందించాల్సిన సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు, ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు. ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ఓదెల–II అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్‌కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

## ఇల్లంతకుంట లో అర్ ఎస్ ఎస్ యువసమ్మేళనం

### ముఖ్య అతిథిగా హాజరైన బౌదిక్ ప్రాముక్

ఇల్లంతకుంట ఆగస్టు 16(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర కళ్యాణమండపంలో ఆదివారం రోజు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సమ్మేళన కార్యక్రమం నిర్వహించరూ ఈ సందర్భంగా యువ సమ్మేళన సమితి అధ్యక్షులు రేగుల కార్తీక్ మాట్లాడుతూ దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏమిచ్చినామని ఆలోచించి దేశభక్తి, ధర్మ మార్గంలో నడవాలని యువతే భవిష్యత్ తరానికి పట్టుకొమ్మలని అందరిని కలుపుకొని దేశం కోసం హిందూ ఐక్యత తో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ సామల కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమంలో అందరూ దేశం కోసం ప్రతిక్షణం ఆలోచిస్తూ తపనపడేవారని, పోరాటం, అందరి సమైక్య ఆలోచన, జీవితాలను సమర్పిస్తేనే మనకిప్పుడు స్వతంత్రం వచ్చిందని అందుకే వారిని 80 సంవత్సరాల నుంచి గుర్తు పెట్టుకుంటున్నామని మనం కూడా మన దేశం కోసం, సమాజం కోసం మంచిపని ధర్మ మార్గంలో చేస్తే చిరకాలం గుర్తుంటుంది అన్నారు



దానితో మన బాధ్యత, గౌరవం, విలువలు అనేవి సమాజానికి ఒక దారి చూపిస్తాయని ఆర్ఎస్ఎస్ ని ప్రారంభించిన శ్రీ కేశవరావు బలిరాం పంత్ హెడ్గే వారు డాక్టరేట్ చేశారని, వారి తర్వాత వచ్చిన మాధవరావు సదాశివరావు అసిస్టెంట్ ప్రొఫెసర్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నది అని డాక్టర్ జి రెండుసార్లు జైలుకు వెళ్లారని స్వాతంత్రం తరువాత దేశాన్ని మరియు హిందుత్వాన్ని ఐక్యం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ని ప్రారంభించి శతవసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమతమ గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖ నడిపించాలని అన్నారు. ఇప్పటి సమాజంలో యువత 60 శాతం పైగా ఉందని అలాంటి వారు ఎంత మంచి పని చేసిన ముందు తరాలకు గుర్తుంటుందని, సమాజంలో జరిగే తప్పులని నిలదీస్తూ ప్రశ్నించాలని మరియు మంచి పని విషయంలో ఉద్యమించాలని అన్నారు. యువత మత్తు, మాదకద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇంస్టాగ్రామ్ వంటి వాటికి బానిసత్వం కాకుండా వాటిని వదిలేసి సమాజం, వ్యక్తిత్వం, గౌరవం , శారీరక శ్రమ, దేశభక్తి, దైవభక్తి కోసం బ్రతకాలని, జీవిత లక్ష్యాలను చేరుకునే క్రమంలో కుటుంబ గౌరవ విలువలను బాధ్యతగా నిర్వహిస్తూ సమాజంలో పౌర విధులను కూడా ఆచరించాలి అని అన్నారు. ప్రపంచ దేశాల అన్నింటికంటే మన భారతదేశంలో యువశక్తి ఎక్కువగా ఉంది మనం ఏ ఆలోచన చేసిన ఆ యొక్క ప్రభావం దేశం, ప్రపంచం మీద పడుతుంది అందుకే మనం ఐక్యతతో ఉండి సమాజ హితం కోసం ధర్మ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్ , సహ కార్యవాహ కాసుపాక కిషన్, బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, వి హెచ్ పి మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్, సర్పంచ్ ఎం రాజు వార్డ్ మెంబర్స్ ర్యాకం సుమన్, ఎర్రోజు రవితేజ, బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అరుణ్, వినోద్ సంతోష్, అనిల్, నిఖిల్, చరణ్, రంజిత్ 100 మంది యువత, స్వయం సేవకులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కలవేన రాజయ్య మృతి

### మాజీ ఎమ్మెల్యే దాసరి పరామర్శ

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 16 ప్రజా జ్యోతి:
మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కలవిన రాజయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రాజయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న దాసరి మనోహర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,
ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



## ముస్తాబాద్ ఎస్ఐ జ్యోతికి ఉత్తమ సేవా పురస్కారం

ముస్తాబాద్, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రత కోసం నిరంతరం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ముస్తాబాద్ ఎస్ఐ జ్యోతి ఉత్తమ సేవా



పురస్కారం అందుకున్నారు.
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎస్ఐ జ్యోతి అందించిన సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల ముస్తాబాద్ మండల ప్రజలు, పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.
ప్రజల సమస్యలపై స్పందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ జ్యోతికి పలువురు అభినందనలు తెలిపారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం ముస్తాబాద్ పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.

## 11వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన మున్సిపల్ చైర్మన్,పుల్కం. రాజు

వేములవాడ,ఆగస్టు,16:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలోని 11వ వార్డ్ లో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు.



ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు, పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానికంగా వర్షపు నీరు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.4.10 లక్షల ఆర్థిక సాయం అందజేత

కరీంనగర్ టౌన్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి )
అనారోగ్యంతో మృతి చెందిన కరీంనగర్ జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్ మహిమల సంధ్య కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో,



వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.4,10,000 కుటుంబ భరోసా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కుటుంబ భరోసా చెక్కును రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి, కరీంనగర్–వరంగల్ ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి భూపతి సూరిబాబు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన సమయంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ ప్రెసిడెంట్ కొప్పుల కనకారావు, నైస్ రఫీ, నాగిశెట్టి రమేష్, సౌత్ ఇండియా అసోసియేషన్‌కు చెందిన రాజేశ్వర్ రెడ్డి, బొంగోని మధు, మియాపురం రాజు, లక్ష్మణ్ శంకరాచారి, మాటూరి రంజిత్ తదితర ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ విద్యార్థుల ఉచిత ఆరోగ్య శిబిరం

కరీంనగర్ టౌన్,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి )
పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల సైన్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ స్టేడియంలో ఉచిత ఆరోగ్య శిబిరం



నిర్వహించారు. నర్సింగ్ ఆఫీసర్ పర్యవేక్షణలో విద్యార్థులు వాకర్స్, క్రీడాకారులకు బీపీ, షుగర్,బి ఎం ఐ తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామంపై అవగాహన కల్పించారు. పాఠశాలలో పొందిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించడమే కార్యక్రమ ఉద్దేశమని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
# నియోజకవర్గం అధ్యక్షులుగా ఉప్పు హనుమంతరావు

• ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు మట్టా



**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన ఉప్పు హనుమంతరావు కు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు హనుమంతరావు ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కులు, సంక్షేమం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న కృషిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సత్తుపల్లి నియోజకవర్గంలో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, బీసీల ఐక్యత, హక్కులు, ఆత్మగౌరవం కోసం కృషి చేస్తానని ఉప్పు హనుమంతరావు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కు మరియు నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, అలవాలా కరుణాకర్ బాజీ, దేవల్ల శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొని ఉప్పు హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మగౌరవం కోసం మరో పోరాటంకు సిద్ధం కావాలి

• తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం
• టీజేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్



**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఆత్మగౌరవం కోసం మరో పోరాటం కు సిద్ధం కావాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని పలు గ్రామాలలో పర్యటించారు. ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఆత్మబలిదానాలు చేశారని పేర్కొన్నారు. కానీ నేడు వారి బలిదానాలకు విలువ లేకుండా పోతుందన్నారు. వారి ఆశించిన లక్ష్యం నేరవేరటం లేదన్నారు. అమరవీరుల త్యాగాల ను విస్మరించిందన్నారు. నిధులు, నియమాకాలు మరిచిపోయారన్నారు. మాట తప్పిన ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవం ను కాపాడుకునేందుకు మరో ఉద్యమం కు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. టీజేఏసీ ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా ఐక్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీజేఏసీ ని పటిష్టం చేసేందుకు తొలుత డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో టీజేఏసీ నాయకులు గాదరి వెంకన్న, జీ.రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాధి

• మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్



**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి:** గ్రామ కమిటీలే పార్టీకి పునాధిరాళ్లగా నిలుస్తాయని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ అన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటి సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ నూతన కమిటిని ఎన్నుకున్నారు. గ్రామ కమిటి అధ్యక్షుడు గా జిల్లపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గా ఎస్.కె.చిన్న ఖాసిం, కోశాధికారి గా అంగడాల పెద్ద ఎర్రయ్య లతో పాటు మరో 25 మందిని కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామ కమిటి పటిష్టంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పధకాల గురించి నూతన కమిటి విస్తుతంగా ప్రచారం చేయాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి ని ప్రతీ గడప కు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కమిటి బాధ్యతగా పని చేస్తూ ఇటు పార్టీకి, అటు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పధకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలోనే గువ్వలగూడెం కమిటి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రావెళ్ల జ్యోతి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు
# సకాలంలో హాజరు కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ,ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో రాణిస్తున్న మైనారిటీ బాలికల కళాశాల

• వరుసగా 100 శాతం ఫలితాలు • ఉత్తమ ప్రిన్సిపాల్‌గా బీపాషకు ప్రతిభా పురస్కారం



**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 16,(ప్రజా జ్యోతి)** విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వరుసగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ పాల్వంచలోని టీజీఎంఆర్‌జేసీ కొత్తగూడెం బాలికల కళాశాల--1 విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. వరుసగా 100 శాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్ర స్థాయిలో ర్యాంకర్లు సాధిస్తూ సత్తా చాటుతోంది. 2022లో అవుట్‌సోర్సింగ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.కె.బీపాషా ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరుస్తున్నారు. 2023లో ఎండి. హీనా కౌసర్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ పొందారు. 2024లో ఎ.శ్వేత 464/470 మార్కులతో, 2025లో ఎం.డి. ఆఫియా 466/470, టి. శ్వేత 464/470, ఎస్.కె. అంజుమ్ కౌసర్ 463/470 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. అదేవిధంగా ఈ ఏడాది ఎస్.కె. రంజాన్ బీ 440 మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించగా, 2026లోఎస్.కె. ఫరాహానా సుల్తానా 430/440 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్, ద్వితీయ సంవత్సరంలో ఎస్.కె. రంజాన్ బీ:990/1000

పి.రిహానా బేగం : 978/1000

ఎండి. ఆఫియా: 989/1000.

ఎండి.అల్వియా కౌనీన్:975/1000 రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లను సాధించారు. విద్యార్థినులకు ప్రత్యేక బోధన, నిరంతర మూల్యాంకనం, పోటీ పరీక్షలకు సన్నద్ధత, కెరీర్ మార్గదర్శకత్వంపై కళాశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. దీంతో పలువురు విద్యార్థినులు ఇంజనీరింగ్, వైద్యంతో పాటు వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు. కళాశాల విద్యా ప్రగతి, విద్యార్థినుల విజయాలు, సంస్థ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తిస్తూ ప్రిన్సిపాల్ ఎస్.కె. బీపాషాకు "ఉత్తమ ప్రిన్సిపాల్" ప్రతిభా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విజయాలు తన వ్యక్తిగత కృషి మాత్రమే కాదని, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రుల సమష్టి కృషి ఫలితమని బీపాషా తెలిపారు. "ఈ విజయం టీజీఎంఆర్‌జేసీ కొత్తగూడెం గర్ల్స్--1 సంస్థ మొత్తానికే చెందుతుంది" అని ఆమె పేర్కొన్నారు.

# శివసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవం

• అధ్యక్షులుగా ప్రభాకర్ రావు, కార్యదర్శిగా శ్రీధర్ • కమిటీని అభినందించిన కాంగ్రెస్ నాయకులు మట్టా



**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణం 5వ వార్డుకు చెందిన శివసాయి నగర్ కాలనీలో ప్రజలు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కాలనీ స్థాపించి 25 సంవత్సరాలు అయినప్పటికీ సమస్యలు ఎక్కడి గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉండటంతో,ఈ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఒక కమిటీ ఉంటే బాగుంటుందని,ఆలోచన చేసి శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా సిహెచ్. ప్రభాకరరావు, గౌరవ అధ్యక్షులుగా జి జగన్నాధ రావు,ఉపాధ్యక్షులుగా డి సింధుజ, ప్రధాన కార్యదర్శిగా బి శ్రీధర్, కోశాధికారిగా మరీదు రాము, సహాయ కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఎం నాగబాబు, ఎం మోహన్,సిహెచ్ సందీప్, డి.ధర్మయ్య,డి లక్ష్మణరావు, సిహెచ్ సందీప్ , వై.యువరాజు ,ఎం సత్యవాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విధానంగా ఎన్నికైన నూతన కమిటీని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, వార్డ్ కౌన్సిలర్ , ఎస్ కె.హకీమ్ అభినందించారు. శివ సాయినగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శివ సాయి నగర్ కాలనీలో ఉన్న సమస్యలను గూర్చి శనివారం నాడు బింగి కన్నా రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివసాయినగర్ స్త్రీలు వినతి పత్రం అందజేయగా,సానుకూల స్పందించి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,యువత, మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

• విద్యుత్ అధికారులకు సన్మానం





**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం గ్రామ పరిధిలో విద్యుత్ అధికారులకు మంగాపురం తండా లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గ్రామ సర్పంచ్ అశోక రాణి చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యుత్ వ్యవస్థలో నూతనంగా వచ్చినటువంటి యూనిఫామ్ సర్వీస్ లైన్స్ పద్ధతి ద్వారా నూతనంగా 11 కెవి మరియు 25 ఖవా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగినది, విద్యుత్ శాఖ వారిచే త్వరితగతిన పని పూర్తయినందుకు ధీరావత్ పుష్పావతి చాలా సంతోషాన్ని వ్యక్త పరచడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఖమ్మం డివిజనల్ ఇంజనీర్ టి. వెంకటేశ్వర్లు మరియు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కూసుమంచి పి . వెంకట్, నేలకొండపల్లి మండల విద్యుత్ అధికారి జీ .రవి, మంగాపురం తండా లైన్ ఇన్స్పెక్టర్ షేక్ దావూద్, లైన్ మెన్ . నాగేశ్వర రావు ల ఆధ్వర్యంలో ఇట్టి పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారిని సర్పంచ్ అశోక రాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంట్రాక్టర్ అశోక్ నాయక్ మరియు ఇతర సిబ్బంది కూడా ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు విద్యుత్ డి ఈ పవర్ కోటేశ్వరరావు మరియు నేలకొండపల్లి మండల నాయకులు - చెరువు మాధవరం మత్స్య పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, పాటు ఇతర విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ... విద్యుత్ శాఖ అందిస్తున్నటువంటి సర్వీసును ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు మరియు కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాలని అనుకునేవారు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు, నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ యాజమాన్యానికి విద్యుత్ వినియోగదారులు మరియు కొత్తగా కనెక్షన్ కావాలని కోరుకునే వారికి త్వరితగతిన స్పందించి వారి సర్వీస్లను మంజూరు చేస్తున్న విషయాన్ని కొనియాడుతూ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు ఎంపీడీఓ ఆఫీసుల్లో ప్రజావాణి

• జిల్లా కేంద్రానికి వెళ్లే బాధలు తప్పినట్టే
• హెల్ప్ డెస్క్ ఏర్పాటు, వసతుల కల్పన
• దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసేలా సిబ్బందికి శిక్షణ



**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 17న సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు కలె క్టర్ దివాకర టీ.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల ప్రజలు సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో అందించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం మండల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నందున ఇకపై జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదని తెలిపారు. నేలకొండపల్లి: ప్రజలు తమ సమస్యల పరిష్కారం, పథకాల కోసం వినతిపత్రాలు ఇచ్చేందుకు ఇన్నాళ్లు కలెక్టరేట్, సబ్ కలెక్టర్, ఆర్డీఓ కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వాల్సి వచ్చేది. ఈ కారణంగా కొన్ని మండలాల వారికి దూరాభారం కావడం, దివ్యాంగులు, ఇతర సమస్య లతో బాధపడే వారు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కొన్నాళ్ల నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి జరుగుతున్నా అన్ని శాఖల అధికారులు రాకపోవడం, ప్రజల సమస్య లపై స్పందన లేకపోవడంతో మళ్లీ జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. ఈమేరకు ప్రభుత్వం ఇకపై ప్రతీ సోమ వారం మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణకు నిర్ణయించింది. ప్రతీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు ప్రజావాణి జరగనుండగా, అందే ప్రతీ దర ఖాస్తును పోర్టల్ లో నమోదు చేసి పరిశీలన, పరిష్కా రంపై జవాబుదారీతనంతో వ్యవహరించేలా ఆదేశా లు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమం గత వారమే మొదలుకావాల్సి ఉన్నా సెలవు రావడంతో రేపటి నేలకొండపల్లి ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రారంభించనున్నారు.

**నోడల్ అధికారులుగా ఎంపీడీఓలు**

మండల స్థాయిలో జరిగే ప్రజావాణికి నోడల్ అధికారిగా ఎంపీడీఓ వ్యవహరిస్తారు. ఎంపీడీఓలే మండల స్థాయిలో అన్ని శాఖల శాఖల అధికారు లను సమన్వయం చేసుకుని ప్రజావాణి నిర్వహిం చాలి. తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, పశు సంవర్ధక శాఖ అధికారి, ఉద్యాన, విద్యా, మత్స్య, గృహ నిర్మాణ, అటవీ, భగీరథ, నీటిపారు దల, అర్అండ్ బీ, విద్యుత్, వసతి గృహాల అధికారు లతోపాటు ఐసీడీఎస్ ఉద్యోగులు, డిప్యూటీ తహసీల్దార్ కూడా పాల్గొనాల్సి ఉంటుంది.

**ప్రతీ దరఖాస్తు పోర్టల్‌లో**

ప్రజావాణికి వచ్చే ప్రతీ దరఖాస్తును పోర్టల్ నమోదు చేయాలి. అంతేకాక ఫిర్యాదుదారులకు గుర్తింపు సంఖ్యలో రశీదు ఇవ్వాల్సి ఉంటుంది. ఇం దుకోసం మండల స్థాయి అధికారులు, శాఖల ఆప రేటర్లకు యూజర్ ఐడీ, పాస్వర్డు కేటాయించారు. అలాగే, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కూడా చివరి దశకు చేరింది.

**ప్రజలకు కనీస సౌకర్యాలు**

ఎంపీడీఓ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది. కుర్చీలు, తాగునీటి సౌకర్యం కల్పించడమే కాక వైద్య సేవల కోసం ఆరోగ్య సిబ్బందిని కేటాయిం చాలి. అలాగే, దివ్యాంగులకు వీల్చైర్లు, అవగాహన కల్పించేందుకు సిబ్బందిని నియమించాలి. వృద్ధు లు, గర్భిణీలు, పసిపిల్లలతో వచ్చే బాలింతల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది.

## పాతపాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో
# ఘనంగా శ్రావణమాస బోనాల మహోత్సవం

• ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ విమలాదేవి దంపతులు



**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 16 ,(ప్రజా జ్యోతి)** పాతపాల్వంచ లోని గడియకట్ట ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న మైసమ్మ తల్లి దేవాలయం లో శ్రావణ మాసపు బోనాలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసపు మొదటి ఆదివారం నిర్వహించే బోనాల కార్యక్రమాన్ని ఆదివారం కనులపండుగగా నిర్వహించారు. దేవాలయం పూజారులు పురాణం పవన్ శర్మ శాస్త్రి, పురాణం సుమన్ శాస్త్రిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ ప్రత్యేక పూజల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాతపాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు తమతమ ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. బోనమెత్తిన కోత్వాల ఈ సందర్భంగా మహిళలతోపాటు కొత్వాల బోనమెత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.

**అమ్మదయ వుంటే అంతా శుభమే జరుగుతుంది**



అమ్మలకన్న అమ్మదయ వుంటే అంతా శుభమే జరుగుతుందని కొత్వాల అన్నారు. అమ్మను పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కోత్వాల విమలాదేవి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, శ్రీమైసమ్మతల్లి దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్,గడదేశి వెంకటేష్, పాశం నాసరయ్య,బర్ల పాపారావు, ముత్యాల కోటేశ్వరరావు, బొందిల శేషగిరి, కొండపల్లి నాగరాజు, దుర్గా రావు, వజ్జల రాము, చిన్నపండు, ధర్మరాజుల రమేష్, యాటా బొందిలి బాలాజీ, బండారు తేజలి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో సంస్థాగత కదలికలు

## గాంధీభవన్ లో వికారాబాద్‌పై కీలక సమీక్ష

## హాజరైన మీనాక్షి నటరాజన్

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు16(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ఆదివారం గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ పరిస్థితు





లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, సంస్థాగత వ్యవహారాలను పటిష్టం చేయడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యక్రమాలు, నాయకుల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ బుయ్యని మనోహర్ రెడ్డి, ఏఐసీసీ యువజన కాంగ్రెస్ నాయకుడు కొల్కుంద సంతోష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్లు నీరజ బాల్ రెడ్డి, గడ్డం అనన్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కోటపల్లి సంతోష, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజా ఆమీర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరామ్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల డిమాండ్లు నెరవేర్చాలి

## సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు

రంగారెడ్డి ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు వెంటనే ఆరువేల రూపాయలకు పెంచాలి. లేని పక్షంలో రాష్ట్రంలోని దివ్యాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు



హెచ్చరించారు. ఆదివారం నాడు ఉదయం ఎల్బీనగర్లోని చంపాపేటలోని ప్రభుత్వ దివ్యాంగుల సదనములో దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సోషల్ జస్టిస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు ఎం.ఎస్. యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు పెన్షన్ల పెంపు బస్సులో ఉచిత ప్రయాణం దివ్యాంగుల చట్టం అమలు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. దివ్యాంగులకు ఆర్థిక భరోసా వుండే పెన్షన్లు హామీ మేరకు పెంచకపోవడం అత్యంత అమానవీయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో దివ్యాంగుల చట్టం అమలును ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల దివ్యాంగులు అనేక రకాల వేధింపులు హింసకు గురవుతున్నారని దౌర్జన్యాలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలాపూర్ బాలస్వామి, హైడ్రా ఏరియా ఇంచార్జ్ వరంగల్ రమేష్, వికలాంగుల రాజ్యాధికార ఫోరం అధ్యక్షులు వంశరాజ్ రామచంద్ర శ్రీనివాస్ యాదవ్ అంజి గౌడ్ కొమర మల్లు పలువురు వికలాంగుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు.తన మొక్కులలో భాగంగా వన దేవతలకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించారు.24 మంది మహిళలకు చేయూత పించన్ల పంపిణీ గ్రామీణ అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు,ఒంటరి మహిళలకు చేయూత సామాజిక భద్రత పింఛన్లను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు.ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున అందించే పింఛన్లకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కనాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు.పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.వాటర్ ప్లాంట్ ప్రారంభం మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.మహిళా సంఘాల సభ్యులతో సీఎం ముచ్చట అనంతరంఆలయ ప్రాంగణంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపు ముచ్చటించారు.మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు,వారి ఉపాధి, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.అనంతరం ముఖ్యమంత్రి మేడారం నుండి ములుగుకు తిరుగు పయనమయ్యారు.ఈ పర్యటనలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్,ఎంపీలు వేం నరేందర్ రెడ్డి,కడియం కావ్య,బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,గండ్ర సత్య నారాయణరావు,నాయిని రాజేందర్ రెడ్డి,కోరం కనక య్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,జారె ఆదినారాయణ,మురళీ నాయక్,దేవాదాయశాఖ కమిషనర్ హనుమంత రావు,సెర్ప్ సీఈఓ దివ్య, మేడారం ఈఓ వీరస్వామి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షంలో... తడిసి ముద్దయిన జగ్గారెడ్డి



- ఖాళీ చేతులతో ఇళ్లకు చేరిన మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు...
- సీఎం రాక లాభమా? నష్టమా?
- ప్రతిపక్షాల్లో, ప్రజల్లో జోరుగా చర్చలు
- జగ్గారెడ్డి పై ఎనలేని ప్రేమాభిమానాలు చాటిన సీఎం
- రాహుల్ గాంధీతో సన్నిహితంపై కితాబు
- వెయ్యి కోట్లు, వజ్రాలు ఇచ్చినా ఇలాంటి నాయకుడు దొరకడని
- జగ్గారెడ్డిని ఆకాశానికి ఎత్తిన రేవంత్
- ప్రశంసలు తప్పా సంగారెడ్డికి ఒరిగిందేమీ లేదంటున్న ప్రతిపక్షాలు
- సీఎం సభ ఎన్నికల ప్రచారాన్ని తలపించిందంటున్న ఆపోజిషన్ లీడర్స్



ప్రజా జ్యోతి, సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: సీఎం రేవంత్ రెడ్డి కురిపించిన ప్రశంసల వర్షంలో జగ్గారెడ్డి తడిసి ముద్దయ్యారు. 1000 కోట్ల కన్నా వజ్రాల కన్నా, జగ్గారెడ్డి నాయకత్వం గొప్పదని రేవంత్ రెడ్డి జగ్గారెడ్డిని ఆకాశానికి ఎత్తారు. ఓవైపు జగ్గారెడ్డి పై ప్రశంసల వర్షం కురిపిస్తూనే... జగ్గారెడ్డి లాంటి నాయకుడు ఓడిపోవడం ప్రజల దురదృష్టమని, జగ్గారెడ్డి ఓడిపోవడం కూడా అదృష్టమేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విశేషం. సీఎం ప్రశంసలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. మరోవైపు సీఎం వచ్చి పోయినా సంగారెడ్డి నియోజకవర్గానికి, సంగారెడ్డి జిల్లాకు ఒరిగిందేమీ లేదని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. కోట్లు ఖర్చుపెట్టి నిర్వహించిన సీఎం సభ ఎన్నికల ప్రచారాన్ని తలపించిందని విమర్శిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిధులేమీ ఇవ్వకుండా గతంలో ఏ సీఎం వెళ్లలేదని ఈ మారు దానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి గడ్డపైకి వచ్చి జిల్లాకు మొండిచేయి చూపి వెళ్లారని ప్రతిపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు. ఒకపక్క ప్రతిపక్షాలు జిల్లా అభివృద్ధి గురించి



విమర్శలు చేస్తుంటే మరొకపక్క జగ్గారెడ్డి అభిమానులు మాత్రం సీఎం సక్సెస్ అంటూ సంబరాలు చేసుకుంటున్నాయి.

### ఖాళీ చేతులతో ఇళ్లకు చేరిన మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు

సంగారెడ్డి గడ్డపైకి ముఖ్యమంత్రి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి రావడంపై సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గంలోని మునిసిపల్ చైర్మన్లు, సర్పంచులు భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులతో సీఎం సభకు తరలి వెళ్లారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణాల్లో గ్రామాల్లో చెప్పుకునే అభివృద్ధి లేకపోవడంతో కాంగ్రెస్ పాలనలోనైనా నిధులు వస్తాయన్న ధీమాతో సీఎం సభలో సంతోషంగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సభలో సీఎం నోటి వెంట పట్టణాలు గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు ప్రకటన వస్తుందని ఎదురు చూపులు చూశారు. తీరా సీఎం నోటి వెంబడి కేవలం ప్రశంసలు, ఆప్యాయత, అనురాగం, ప్రేమ, మంచితనం వంటి మాటలు తప్పా అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిధులు ఇస్తున్నట్టు ఒక్క మాట కూడా రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు ఖాళీచేతలతో ఇళ్లకు చేరుకున్నారు..

# మేడారం వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి

- ములుగు సమగ్ర అభివృద్ధి, గిరిజన సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ములుగు పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సీతక్క
- మేడారం, ములుగులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సీఎం పర్యటన
- చేయూత పింఛన్ల మంజూరు పత్రాల అందజేత
- రూ.16,007 కోట్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రణాళిక
- రోడ్ల అభివృద్ధి లక్ష్యంగా ములుగు నుంచి శ్రీకారం
- నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభం
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మల్లూరు నరసింహా స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- జంపన్నవాగు సమగ్ర అభివృద్ధికి చర్యలు, ప్రణాళిక

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి,గిరిజన సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మేడారం సమ్మక్క– సారలమ్మ వనదేవతల దర్శనం,చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ, తాగునీటి శుద్ధీకరణ కేంద్రం ప్రారంభం,గ్రామీణ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం, అభివృద్ధి పనుల పైలాన్, తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ,నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఆదివారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు కామారెడ్డి జిల్లా నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి మేడారం చేరుకున్నారు.ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు దనసరి అనసూయ సీతక్క,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎంపీలు బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు,నాయిని రాజేందర్ రెడ్డి,కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్ రావు,జారె ఆదినారాయణ, మురళి నాయక్,జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి,శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అక్కడి నుంచి కాన్వాయ్‌లో మేడారం సమ్మక్క – సారలమ్మ వన దేవతల ప్రధాన ముఖ ద్వారం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన పూజారులు డోలు వాయిద్యాలు,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, నృత్యాల నడుమ సాదర స్వాగతం పలికారు.

అనంతరం వనదేవతల గద్దెల వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క – సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తులాభారం లో 66 కిలోల నిలువెత్తు బంగారం(బెల్లం)సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు.పూజల అనంతరం గిరిజన పూజారులు ముఖ్యమంత్రి, మంత్రులు,ప్రజాప్రతినిధు లు,ముఖ్య అతిథులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులకు సమ్మక్క– సారలమ్మ అమ్మవార్ల జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు,వికలాంగులు, వితంతువులకు చేయూత పించన్ల మంజూరు పత్రాలు, చెక్కులు ముఖ్యమంత్రి అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శుద్ధ తాగు నీటి కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.అనంతరం ఆలయ పూజారులు,డోలు వాయిద్య కళాకారులు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముచ్చటించి



వారితో కలిసి చిత్రాలు దిగారు.మేడారం ప్రధాన కూడలిలో తనను కలిసేందుకు వచ్చిన ప్రజలు, అభిమానులను ముఖ్య మంత్రి ఆప్యాయంగా పలకరించారు.

మేడారం కార్యక్రమాలు ముగించుకున్న ముఖ్య మంత్రి మధ్యాహ్నం 3 గంటల 32 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగు జిల్లా కేంద్రానికి బయలుదేరారు.ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్



నాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు, స్వాగతం పలికారు.అక్కడి నుండి ములుగు గట్టమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి పైలాన్ ఆవిష్కరించి రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో నూతన అధ్యాయానికి ములుగు నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 16, 007 కోట్లతో 2,145గ్రామీణ రహదారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసే భారీ ప్రణాళికను ప్రభుత్వం చేపట్టింది.గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలు, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధానం కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

అనంతరం నూతన సమీకృత ములుగు జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న ముఖ్యమంత్రి జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సూచించే పైలాన్‌ను ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, రూ.63.50 కోట్లతో నిర్మించిన నూతన సమీకృత ములుగు జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించారు.జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సుమారు రూ.868 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.

### ములుగు సమగ్ర అభివృద్ధే లక్ష్యం: ముఖ్యమంత్రి

కలెక్టరేట్ సభా వేదిక నుండి ప్రజలను ఉద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమ్మక్క– సారలమ్మల ఆశీస్సులతోనే గతంలో పిసిసి అధ్యక్షుడిగా తాను చేపట్టిన పాదయాత్ర ను ములుగు గడ్డ నుండి ప్రారంభించానని గుర్తు చేశారు.రాష్ట్ర నలుమూలల గ్రామాలు,గూడేలు,పల్లెల్లో పర్యటించి ప్రజలసమస్యలు తెలుసుకున్నామని,ప్రజలకు ఇచ్చిన భరోసా మేరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ములుగు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,గిరిజనప్రాంతాల్లో విద్య,వైద్యం,సాగునీరు, రహదారులు,ఉపాధి అవకాశాలు,పర్యాటక రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.సమ్మక్క – సారలమ్మ సన్నిధిని మరింత వైభవంగా తీర్చిదిద్ది మేడారం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేలా అభివృద్ధి చేస్తామని ముఖ్య మంత్రి తెలిపారు.మేడారం సమ్మక్క – సారలమ్మ దేవాలయ ప్రాంతాన్ని రామప్ప,వేయి స్తంభాల గుడి తరహాలో విశిష్టంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మేడారం ఆధ్యాత్మిక, గిరిజన సాంస్కృతిక విశిష్టత మరింత వెలుగొందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు మల్లూరు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని జంపన్నవాగు ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జంపన్న వాగుపై అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు,స్నానఘట్టాల నిర్మాణం చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. గోదావరి తీరంలో ఉన్న ములుగు జిల్లాలో సాగునీటి కొరత లేకుండా చేయడానికి అవసరమైన ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సిఎం పేర్కొన్నారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష నిర్వహించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సూచించారు.ఆదివాసీ బిడ్డల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందు కు ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.

యువతకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆ తర్వాత నైపుణ్య విద్యపై దృష్టి సారించి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కునేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.12వ తరగతి అనంతరం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా యువతకు సాంకేతిక,వృత్తినైపుణ్యాలుపెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ములుగు ప్రాంతంలో గిరిజన విశ్వవిద్యాలయం అందు బాటులోకి రావడం ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.జర్మనీ,జపాన్,కొరియా వంటి దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు జర్మన్,జపనీస్, కొరియన్ తదితర విదేశీ భాషలతో పాటు సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ సమ్మక్క–సారలమ్మ పేరుతో మహిళలకు నాణ్యమైన చీరలను అందించనున్నా మని ముఖ్యమంత్రి తెలిపారు.ఈ ఏడాది డిసెంబర్‌లో చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నట్లు ముఖ్య మంత్రి వెల్లడించారు.మంత్రి సీతక్క పర్యవేక్షణలో చీరల ఎంపిక,రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు.

నూతన సమీకృత ములుగు జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటు లోకి రావడం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట ప్రజలకు మరింత సులభంగా అందుతాయని పేర్కొన్నారు.త్వరలోనే జిల్లాలో ఎస్పీ కార్యాలయం, కోర్టు భవనాల నిర్మాణాలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. ములుగు సమగ్ర అభివృద్ధి, గిరిజన ప్రాంతాల పురోగతి, మహిళల సంక్షేమం, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన వైద్య సేవలు,సాగునీరు, రహదారులు, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం: మంత్రి సీతక్క

ముందుగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ..ములుగు జిల్లా,ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంత మైన ములుగును హైదరా బాద్ వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

నూతన జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ముఖ్య మంత్రి,మంత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారులకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.సమ్మక్క– సారలమ్మ సన్నిధిని గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం, ములుగు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పలు మార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధికంగా 5 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం ఈప్రాంతం పై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు.సాగునీటి రంగంలో పొట్లాపూర్ ఎత్తి పోతల పథకం,రామప్ప – లక్నవరం అనుసంధాన పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సమ్మక్క– సారలమ్మ సన్నిధి అభివృద్ధితో పాటు జిల్లాలో విద్య,వైద్యం,పర్యాటకం, గృహ నిర్మాణం,సాగునీరు, ఉపాధి అవకాశాలు,మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కట్టుబడి పనిచేస్తు న్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య,మేడారం కార్యనిర్వహణ అధికారి వీరస్వామి,ఇతర ప్రజాప్రతి నిధులు,జిల్లా అధికారులు, మహిళాసంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967